



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 14 మార్చి 2026 పేజీలు 16




హాల్‌టికెట్ నెంబర్లను పరిశీలిస్తున్న డీఈవో సుశీందర్‌రావు

# 'పది'పరీక్షలకు సర్వం సిద్ధం

నేటి నుండి ఎప్రిల్ 16 వరకు పరీక్షలు



పదో తరగతి పరీక్ష సెంటర్

- ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు
- జిల్లా వ్యాప్తంగా 255 సెంటర్లు ఏర్పాటు
- పరీక్షలు రాయనున్న విద్యార్థులు 53,058

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 13) :** పదో తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. పరీక్షలు నేడు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 255 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 1,024 పాఠశాలల నుంచి 53,058 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని సెంటర్ల వద్ద తాగునీరు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సదుపాయం, మరుగుదొడ్లు వంటివి ఏర్పాటు చేశారు. జిల్లాలో 37 స్టోరేజీ పాయింట్లను ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 10 రూట్లను గుర్తించారు. కేటగిరీల వారీగా పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేశారు. కేటగిరి-ఎ 47, కేటగిరి-బి 201, కేటగిరి-సి 7 సెంటర్లు ఉన్నాయి. పరీక్షల్లో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లను, వాటితో పాటు సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియిమించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, హాల్‌టికెట్‌పై

మిగతా 3లో



# గ్యాస్ కొరతపై అపోహలు వద్దు

- బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు:మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సరఫరాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ: కలెక్టర్ మను చౌదరి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13):** రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై ఎలాంటి కొరత లేదని, అపోహలు నమ్మి వినియోగదారులు గందరగోళానికి గురి కావాల్సిన అవసరం లేదని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గృహ వినియోగదారులకు అవసరమైనంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,... రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా గ్యాస్ కొరత నమోదు కాలేదన్నారు. అపోహల కారణంగా రోజువారీ బుకింగ్స్ సుమారు 72 శాతం పెరిగినట్లు తెలిపారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్యాస్ కొరత ఉందన్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకుని సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, మళ్లించడం లేదా బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఇప్పటివరకు ఇటువంటి చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు కూడా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి మాత్రమే ఎల్ పీ జీ సిలిండర్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేయవద్దని, ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని తెలిపారు.

**యాసంగి ధాన్యం సేకరణపై సూచనలు:**

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,.. యాసంగి ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీలు, నిల్వ స్థలాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో వరి సాగు పెరిగిన నేపథ్యంలో పంటల పరిస్థితులను బట్టి

మిగతా 3లో

# కృషీవలుడు... సమాజహితుడు



డాక్టర్ రెడ్డిశెట్టి ప్రకాశం

- హిమాలయాల్లోని ఓ బ్యాక్టీరియాలో కీలక ఔషధ గుణాలు గుర్తింపు
- లేహ్-లడఖ్‌లోని మట్టి నమూనాల నుండి ప్రత్యేక బ్యాక్టీరియా సేకరణ
- ప్రాణాంతక వ్యాధులను నయం చేసే 'పింప్రినిదైన్' అరుదైన రసాయనం గుర్తింపు
- ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో అత్యంత ప్రభావవంతం
- క్షయ (టీబీ) వ్యాధి చికిత్సలో సరికొత్త ఆశలు
- యాంటీ డయాబెటిక్ గుణాలు - రోగనిరోధక శక్తిని పెంచే సామర్థ్యం

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 13) :** హిమాలయాల్లోని లేహ్-లద్దాఖ్ ప్రాంతంలోని మట్టి నమూనాల నుంచి సేకరించి ఒక ప్రత్యేక బ్యాక్టీరియాలో ప్రాణాంతక వ్యాధులను నయం చేసే సామర్థ్యం ఉన్న 'పింప్రినిథైన్' అనే అరు దైన రసాయనం ఉన్నట్లు హైదరాబాద్లోని భారతీయ రసాయన సాంకేతికత పరిశోధన సంస్థ (ఐఐసీటీ) శాస్త్ర వేత్త డాక్టర్ రెడ్డిశట్టి ప్రకాశం గుర్తించారు. క్యాన్సర్, క్షయ వంటి వ్యాధులను నయం చేసే అద్భుత



మిగతా 3లో

# విద్యార్థులపై దాడిచేసిన గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి

★జెఎన్‌టియూ, గ్లోబల్ ఇంజనీరింగ్‌కాలేజీ యాజమాన్యం కుమ్మక్కై విద్యార్థుల వద్ద అధిక ఫీజుల వసూలు : ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్



మొయినాబాద్, మేజర్‌న్యూస్(మార్చి 13): గ్లోబల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కంసాలిడేషన్ ఫీజు ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని జెఎన్‌టియుకు మెయిల్‌ద్వారా ఫిర్యాదు చేసిన అదే కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులపై పాశవిక దాడికి పాల్పడ్డ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అహ్మద్ జిసన్, ప్యూన్ మల్లేష్‌లపై ప్రభుత్వం కఠినచర్యలు చేపట్టి వెంటనే కళాశాల గుర్తింపును రద్దుచేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ చేవెల్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. కళాశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసిన కళాశాలకు చెందిన సిఎస్ఇ మూడవ సంవత్సరం విద్యార్థులు మహమ్మద్ సాదిక్, వి.క్రితిక్‌రెడ్డి, హైమత్, అబ్రార్, నితీష్ కుమార్, సంతోష్‌లతో పాటు సిఎస్‌డి తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉదయ్, హజరత్‌లపై గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ అహ్మద్ జీషన్, సహాయకుడు మల్లేష్ ఇతర అధ్యాపకుల ముందు దాదాపు రెండు గంటల పాటు గదిలో బంధించి విద్యార్థుల ప్రైవేట్ పార్ట్స్‌పై దాడులు చేశారని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. జెఎన్‌టియూ, గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం కుమ్మక్కై విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలని శ్రీనివాస్, అరుణ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడి చేసిన కళాశాల అధ్యాపకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అనంతరం విద్యార్తులపై దాడికి పాల్పడ్డ కళాశాల వైస్ ప్రిన్సిపల్, ప్యూన్‌లపై చట్టపరమైన చర్యలకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్‌గౌడ్, అధ్యక్షులు రేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 13): కందుకూరు మండలం ధన్నారంలో బొడ్రాయి 4 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం సర్పంచ్ మంద రమేష్, ఉపసర్పంచ్ మట్ట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వేదబ్రహ్మణుల మంత్రోచ్ఛరణలతో గ్రామంలోని అభయాంజనేయ స్వామికి అభిషేకం, బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... భగవంతుని కరుణకటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలి



కందుకూరు, మేజర్‌న్యూస్, మేజర్‌న్యూస్( మార్చి 13): పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు సౌడపు శేఖర్ గౌడ్ అన్నారు.పదవ తరగతి పరీక్షల సందర్భంగా మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ఆయన పరీక్ష ప్యాడ్లు,పెన్స్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్షలు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందని, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి తనవంతుగా 10 వేల రూపాయలు ప్రోత్సాహకం అందిస్తానని శేఖర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బొక్క దీక్షిత్‌రెడ్డి ఎండి అంజద్, ప్రిన్సిపల్ భార్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలి :చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### శంకర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంప్.....







శంకర్పల్లి మేజర్ న్యూస్ ( మార్చి 14) ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం రోజున శంకర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడుతూ, పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు కావలసిన అన్ని సదుపాయాలను చేకూర్చుందని అన్నారు. డిఎంహెచ్వో లలితా దేవి, శంకర్పల్లి ఆసుపత్రి డాక్టర్ రేవతి మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపులో మొత్తం 410 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని అన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి అప్పటికప్పుడే మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోహన్, కౌన్సిలర్లు, డాక్టర్లు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో ముస్లీంలకు ఇఫ్తార్ విందు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 13): రంజాన్ మాస ఉపవాసదీక్షలను పురస్కరించుకొని మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం, మైనార్టీలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మాజీ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, ఉపసర్పంచ్ తోలు రవీందర్, పాలకవర్గసభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ముస్లీం, మైనార్టీల రంజాన్ ఉపవాస దీక్షల విరమణ అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్యలు మాట్లాడుతూ రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు బండ శ్రీశైలం, మురుపోజు లక్ష్మణాచారి, ప్రేమలతబిక్కు, సుహాసిని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏర్పుల బిక్కయ్య, సతీష్, రాజ్‌కుమార్, ముస్లీం, మైనార్టీ నాయకులు బిక్కన్, జహంగీర్, మొగులాన్, జానీ, షకీల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పసుమాములలో హైడ్రా కూల్చివేతలు

**- 15 కోట్ల విలువైన ప్లాట్లు, రోడ్డు కాపాడిన హైడ్రా అధికారులు**

**- హర్షం వ్యక్తం చేసిన అసోసియేషన్ సభ్యులు**



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (మార్చి 13) : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ నాగోల్ సర్కిల్, పెద్ద అంబర్ పేట్ 52 డివిజన్ పరిధి పసుమాములలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. పసుమాముల గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 454 గతంలో జీపీ లేఅవుట్ చేశారు. ఇందులో కొంతమంది ప్లాట్లను విక్రయించగా... ఈ లే ఔటుకు అనుకొని ఉన్న భూ యజమాని కలింగారావు దాదాపుగా 14 ప్లాట్లను, రోడ్డున కబ్జా చేసి అక్కడ చుట్టూ ముట్టు ప్రీ కాస్ట్ వాల్ గోడలు నిర్మించారు. ఇది సవాలు చేస్తూ శ్రీకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అసోసియేషన్ చేసిన ఫిర్యాదులను పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్లాట్లు,రోడ్డు కబ్జా జరిగిన విషయం వాస్తవమే అని తెలిసింది. దీంతో హైడ్రా ఇన్ సెక్టర్ సైదులు ఆధ్వర్యంలో తన సిబ్బంది, హయత్ నగర్ పోలీస్ ప్రొటెక్షన్ తో అక్రమ నిర్మాణాలను శుక్రవారం కూల్చివేశారు. కబ్జాదారుల నుంచి రూ.15 కోట్ల విలువైన స్థలాన్ని కాపాడి బాధితులకు అప్పగించారు. దీంతో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... కబ్జాదారుల నుంచి మా ప్లాట్లను కాపాడి.. మాకు అప్ప చెప్పినందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫొటోలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పండల ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు మధుసూదన రావు, కార్యదర్శి నాగేశ్వరరావు, సభ్యులు ఉదయ్, సాయి, నరసింహ, రాజు, చారి, మధుసూదనారెడ్డి, గూడెపు రాజు తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి మోడి చిత్రపటానికి పాలాభిషేకం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 13)పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు 22 వ విడత నిధులు విడుదల చేయడాన్నీ హర్షిస్తూ శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో జాతీయ రహదారిపై ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి మాట్లాడుతూ

దేశంలోని ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం కింద 2000 రూపాయల చొప్పున అందించే ఈ పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఎలాంటి మధ్య వర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలలో డబ్బులు జమ కావడం విప్లవాత్మకమైన మార్పు అని పేర్కొన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడు తున్నాయని తెలిపారు.రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తూ వారిని బలోపేతం చేయడంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. పథకాన్ని అమలు చేస్తున్న భారత ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు సునీత ప్రశాంత్, ఎర్రవోలు మహేష్, వెంకటయ్య, ధోలి మల్యా, మాజీ కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్, శ్రీకాంత్ సింగ్, శ్రీశైలం యాదవ్, చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, బీజేపీ సీనియర్ నాయకులు అల్లాజి గౌడ్, రవి గౌడ్, బుచ్చయ్య, జంతుక జానయ్య, నరసింహ, గంజి శీను, శ్రీనివాస్ చారి, కృష్ణయ్య, కరుణాకర్, సాయి, వరికుప్పల శ్రీనివాస్, రాఘవేందర్ సజ్య నాయక్,పాండు నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- చౌదరి గూడెం మండల తహసీల్దార్ జగదీశ్వర్.**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:13): జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలో నీ 37 మందికి శనివారం నాడు ఉదయం 9 గంటలకు స్థానిక ఎమ్మెల్యే శంక రయ్య చేతుల మీదుగా చెక్కుల పంపిణీ జరుగుతుందని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. తహశీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ చౌదరి గూడెం గ్రామానికి చెందిన 8 మంది, చేగిరెడ్డీ గణ పూర్ లో 1, ఎలుక గూడెం లో 2, ఎదిర లో 5 గురు, గుఱ్ఱం పల్లి లో 3 ముగ్గురు, జిల్లేడు లో 3 , జాకార ము లో ఒక్కరికీ, కసులాబద్ లో ఇద్దరికీ, ముష్టి పల్లి లో ఒక్కరూ, పెద్ద ఎలికీ చర్ల లో 4 గురు, పద్మా రం లో ఇద్దరు, రావి ర్యల లో ఇద్దరు, తుమ్మల పల్లి లో ఒక్కరు, వీరన్న పెట్ లో ఇద్దరు మీరందరూ లబ్ధి దారులుసకాలములో షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కు రావాలని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు.

సూర్య
www.suryaa.com



# కృషీవలుడు... సమాజ హితుడు




**మొదటిపేజీ తరువాయి...**

గుణాలు ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు. మట్టిలో ఉండే సూక్ష్మజీవుల జీవక్రియల ఫలితంగా ఏర్పడే ఉప ఉత్పత్తులే ఔషధాలుగా మార తాయి. కఠినమైన వాతావరణంలో పెరిగే బ్యాక్టీరియా. తన మనుగడ కోసం విభిన్నమైన రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. అవే మానవాళికి సంజీవనిలా మారుతున్నాయి. లేహ్-లద్దాఫ్ ప్రాంతంలోని అత్యంత శీతల వాతావరణంలో పెరిగే ఒక రకమైన బ్యాక్టీరియాను అక్కడి మట్టిలో గుర్తించారు. ఎక్స్రే క్రిస్ట లోగ్రఫీ వంటి క్లిష్టమైన పద్ధతుల ద్వారా దీనిలోని రసా యన నిర్మాణాన్ని విశ్లేషించారు. ఈ బ్యాక్టీరియా నుంచి వేరు చేసిన పింప్రినిడైన్ (ఇండోల్ ఆక్సాజోల్ ఆల్కలా యిడ్).. పురుషుల్లో వచ్చే ప్రొస్టేట్ క్యాన్సర్




కణాలను నాశనం చేయడంలో శక్తిమంతమైన ప్రభావాన్ని చూపిందని, క్షయ వ్యాధి చికిత్సలో కొత్త ఆశలు చిగు రింపజేస్తోందని తెలిపారు. దీనిలో యాంటీ డయాబెటిక్ సామర్థ్యమూ ఉందన్నారు. శరీరంలో రోగనిరోధక వ్యవస్థను సమతుల్యం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందని... రానున్న రోజుల్లో దీంతో ఔషధాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఐసీటీ బృంద పరిశోధనలో సాధించబోతున్న ఈ కృషి వల్ల దేశం వైద్యం రంగంలో మరెన్నో మైలురాళ్లు దాటనుంది.

**ఆవిష్కరణలో 'రెడ్డిశెట్టి'కి విశేష గుర్తింపు..**

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్-ఐఐసిటి) మెడిసినల్ కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ విభాగంలో ఎమెరిటస్ శాస్త్రవేత్తగా, మాజీ చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేసిన డాక్టర్ రెడ్డిశెట్టి ప్రకాశం ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ, సూక్ష్మజీవ బయోప్రాసెస్ ఇంజినీరింగ్, ఎంజైమ్ టెక్నాలజీ, స్థిరమైన బయోటెక్నాలజీ ఆవిష్కరణలో విశేష గుర్తింపు పొందారు.

**జననం, విద్యాభ్యాసం..**

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, దామరగిద్ద గ్రామంలో 1960 సంవత్సరంలో రెడ్డిశెట్టి వీరయ్య-ప్రమీలమ్మ దంపతులకు డాక్టర్ రెడ్డిశెట్టి ప్రకాశం జన్మించారు. ఆయన ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను చేవెళ్లలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్తిచేశారు. అనంతరం ఉన్నత విద్యాభ్యాసం కోసం హైదరాబాద్‌కు వచ్చి తన విద్యా, శాస్త్రీయ ప్రయాణాన్ని కొనసాగించారు. గుల్బర్గ యూనివర్సిటీ నుండి బోటనీలో ఎంఎస్సీ పట్టాను రెండో ర్యాంకు సాధించారు. అనంతరం నార్త్-ఎస్టర్న్ హిల్ యూనివర్సిటీ నుండి బయోకెమిస్ట్రీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మొలెక్యూలర్ బయాలజీ (సీసీఎంబి)లో పోస్ట్-డాక్టరల్ పరిశోధనలు నిర్వహించారు. అనేక దశాబ్దాలపాటు సాగిన ఆయన శాస్త్రీయ జీవితంలో ఇండస్ట్రియల్ మైక్రోబయాలజీ, ఫెర్మెంటేషన్ టెక్నాలజీ, సూక్ష్మజీవ ఎంజైములు మరియు స్థిరమైన బయోప్రాసెస్ అభివృద్ధి రంగాలలో పరిశోధనలకు ముఖ్యమైన దిశానిర్దేశం చేశారు. ఆయన పరిశోధనలకు విశేష గుర్తింపు లభించింది.

**శాస్త్రీయ పత్రికల్లో వ్యాసాలు..**

అంతర్జాతీయ స్థాయి శాస్త్రీయ పత్రికలలో 200కి పైగా పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు, 21 పుస్తక అధ్యాయాలు రచించారు, అలాగే దేశీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో 250కి పైగా పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఆయన పరిశోధనల ఫలితంగా 27 పేటెంట్లు నమోదయ్యాయి. పలు పరిశ్రమలకు అన్వయించే బయోటెక్నాలజీ ప్రక్రియలు ప్రదర్శించబడ్డాయి, తద్వారా ప్రయోగశాల స్థాయి పరిశోధనలను పారిశ్రామిక వినియోగానికి తీసుకెళ్లే మార్గాన్ని చూపారు. అదనంగా ఆయన 100కి పైగా ఆహ్వానిత ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. 20కి పైగా పీహెచ్‌డీ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు, తద్వారా యువ శాస్త్రవేత్తల తయారీలో కీలక పాత్ర పోషించారు.

**వినూత్న పద్ధతుల్లో పరిశోధనలు..**

'రెడ్డిశెట్టి' పరిశోధనలు ప్రధానంగా సూక్ష్మజీవ ఉత్పత్తులు, ఎంజైమ్ బయోటెక్నాలజీ, ఫెర్మెంటేషన్ ప్రక్రియల ఆప్టిమైజేషన్ మరియు పర్యావరణహిత బయోప్రాసెస్ టెక్నాలజీలపై కేంద్రీకృతమై ఉన్నాయి. పరిశ్రమలకు, వైద్యరంగానికి అవసరమైన ముఖ్యమైన ఎంజైముల ఉత్పత్తి కోసం ఆయన పలు వినూత్న పద్ధతులను అభివృద్ధి చేశారు. ఆయన చేసిన పరిశోధనలు ఆరోగ్య రంగంలో ఎంజైమ్ బయోటెక్నాలజీ వినియోగాన్ని గణనీయంగా అభివృద్ధి చేశాయి. ముఖ్యంగా ఎల్-ఆస్పరైజినస్, ఎల్-గ్లాటమినస్ వంటి చికిత్సలో ఉపయోగించే ఎంజైముల ఉత్పత్తి మరియు ప్రక్రియాభివృద్ధిపై ఆయన చేసిన పరిశోధనలు క్యాన్సర్ చికిత్స మరియు వైద్య నిర్ధారణలో ఎంజైమ్ ఆధారిత విధానాలకు సహకరిం చాయి. అలాగే మటనస్‌పై చేసిన పరిశోధనలు దంతప్లాక్‌కు కారణమయ్యే బ్యాక్టీరియాను నియంత్రించడం ద్వారా నోటి ఆరోగ్య సంరక్షణలో కొత్త అవకాశాలను లభించాయి. గ్లైజనస్ వంటి ఎంజైములు న్యూట్రాస్యూటికల్స్ మరియు గట్ హెల్త్ రంగాలలో కూడా ఉపయోగకరంగా నిలుస్తున్నాయి. సూక్ష్మజీవ ఫెర్మెంటేషన్ మరియు బయోప్రాసెస్ ఆప్టిమైజేషన్ పద్ధతులను అభివృద్ధి చేయడం ద్వారా అధిక విలువ గల బయోమెడికల్ ఎంజైములను తక్కువ ఖర్చుతో మరియు పారిశ్రామిక స్థాయిలో ఉత్పత్తి చేయగల విధానాలను ఆయన పరిశోధనలు అందించాయి. ఆయన పరిశోధనలో మరో ముఖ్యాంశం వ్యవసాయ అవశేషాలు, అగ్రో-ఇండస్ట్రియల్ వ్యర్థాలను సూక్ష్మజీవ ఫెర్మెంటేషన్‌కు ముడి పదార్థాలుగా వినియోగించడం. ఈ అధ్యయనాలు అటువంటి పదార్థాలను అధిక విలువ కలిగిన బయో ఉత్పత్తులుగా మార్చవచ్చని చూపించాయి. దీనివల్ల పారిశ్రామిక బయోటెక్నాలజీకి ఆర్థికంగా మరియు పర్యావరణ పరంగా అనుకూలమైన ప్రత్యామ్నాయాలు అందుబాటులోకి వచ్చాయి. ఇమ్మొబిలైజ్డ్ మైక్రోబయల్ సెల్ సిస్టమ్స్, ఆధునిక బయోరియాక్టర్ సాంకేతికతల అభివృద్ధిలో కూడా విశేష కృషి చేశారు. ముఖ్యంగా ఇమ్మొబిలైజ్డ్ యెస్ట్ ఆధారిత బయోఎథనాల్ ఉత్పత్తి కోసం బయోరియాక్టర్ రూపకల్పన పై చేసిన పరిశోధనలు ప్రక్రియ స్థిరత్వం మరియు ఉత్పాదకతను మెరుగుపరచడంలో సహాయపడ్డాయి. అదనంగా నానో మెటీరియల్ ఆధారిత ఎంజైమ్ ఇమోబిలైజేషన్, బయోట్రాన్స్‌ఫార్మేషన్ పద్ధతులపై ఆయన చేసిన పరిశోధనలు నానోబయోటెక్నాలజీ, ఆధునిక బయోకాటలిసిస్ రంగాలకు తోడ్పడ్డాయి. సోల్డ్-స్టేట్ ఫర్మెంటేషన్, మైక్రోబయాల్ బయోకాటలైస్ట్, గణాంక పూర్వక బయోప్రాసెస్ ఆప్టిమైజేషన్ రంగాలలో ఆయన ప్రవేశపెట్టిన పద్ధతులు సూక్ష్మజీవ ఉత్పత్తి వ్యవస్థల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాయి. స్థిరమైన ముడి పదార్థాలతో ఆధునిక ఫెర్మెంటేషన్ వ్యూహాలను సమన్వయం చేయడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం మరియు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం సాధ్యమైంది.

**శాస్త్రీయ సేవలకు 'పురస్కారాలు'..**

'రెడ్డిశెట్టి' చేసిన శాస్త్రీయ సేవలకు గాను ఆయనకు పలు ప్రతిష్టాత్మక పురస్కారాలులభించాయి. అందులో ముఖ్యంగా అసోసియేషన్ ఆఫ్ మైక్రోబయాలజిస్టు ఆఫ్ ఇండియ నుండి ఎస్.ఆర్ వ్యాస్ అవార్డు, అసోసియేషన్ ఆఫ్ బయోకెమిస్ట్రీ అండ్ ఫార్మసీ నుంచి సీనియర్ సైంటిస్టు అవార్డు, సొసైటీ ఆఫ్ ఫార్మాసెటికల్ ఎడ్యూకేషన్ అండ్ రిసెర్చ్ నుండి స్పేర్ఎమినెంట్ టీచర్ అవార్డులు ఉన్నాయి. ఆయన ఆంధ్రప్రదేశ్ అకాడమి ఆఫ్ సైన్సెస్ ఫెలోగా ఉన్నాయి.

**సమాజ సేవలో..**

శాస్త్రీయ పరిశోధనలతో పాటు సమాజ సేవలో కూడా ఆయన చురుకుగా పాల్గొంటున్నారు. ఆయన సాయి సేవా సమితీ, వనస్థలిపురం సహకారంతో దూరప్రాంత గ్రామాలలో నిరంతరం వైద్య శిబిరాలను నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి సేవలందిస్తున్నారు. ఈ వైద్య శిబిరాలలో ఆలోపతి మరియు హోమియోపతి వైద్య సేవలను వారానికి ఒకసారి మరియు కాలానుగుణంగా నిర్వహిస్తూ గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య అవగాహన పెంపొందించడం మరియు అవసరమైన వారికి వైద్య సహాయం అందించడం ఆయన సేవా కార్యక్రమాలలో ముఖ్యమైన అంశంగా నిలుస్తోంది. పరిశోధనలతో పాటు ఆయన శాస్త్రీయ పత్రికల సంపాదక మండళ్లలో సభ్యత్వం, యువ శాస్త్రవేత్తలకు మార్గనిర్దేశం, శాస్త్రీయ సంఘాల కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా శాస్త్రసేవ కొనసాగిస్తున్నారు. ఇండస్ట్రియల్ మైక్రోబయాలజీ, ఎంజైమ్ బయోటెక్నాలజీ, స్థిరమైన బయోప్రాసెస్ అభివృద్ధి రంగాలలో చేసిన పయనీరింగ్ పరిశోధనల ద్వారా డాక్టర్ రెడ్డి శెట్టి ప్రకాశం ం భారతదేశంలో బయోటెక్నాలజీ పరిశోధన అభివృద్ధికి మరియు పర్యావరణానికి అనుకూలమైన పారిశ్రామిక సాంకేతికతల ప్రోత్సాహానికి విశేషంగా దోహదపడ్డారు.

---

# గ్యాస్ కొరతపై అపోహలు వద్దు

**మొదటిపేజీ తరువాయి...**

సాగునీరు అందిస్తూ వైవిధ్యమైన పంటలను ప్రోత్సహించాలని అన్నారు.

**జిల్లాలో కట్టుదిట్టమైన పర్యవేక్షణ:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లయ్ మానిటరింగ్ కమిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బాట్లింగ్ ప్లాంట్లు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, ఎల్‌పీజీ సరఫరా వాహనాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఎదురైతే జిల్లా కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్ 040-29700820 ను సంప్రదించాలని సూచించారు. గృహ వినియోగానికి సరఫరా చేసే ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీని ఆర్డీవోలు, తహసీల్దార్లు, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. వదంతులను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని, గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు సరిపడా గ్యాస్ సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఎం సివిల్ సప్లయ్ సుగుణ బాయి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీధర్, ఎల్‌పీజీ జిల్లా కోఆర్డినేటర్, ఎల్‌పీజీ సేల్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పది'పరీక్షలకు సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

ఫోటో సరిగ్గా లేని పక్షంలో ప్రధానోపాధ్యాయుడితో అటెస్టేషన్ చేయించుకోవలని సూచించారు. పది తరగతి పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను ఆరుబయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు.

**ఒత్తిడికి లోనవకుండా ఉత్సాహంగా పరీక్షలు రాయండి**

**సుశీందర్‌రావు, జిల్లా విద్యాధికారి**

పరీక్షకు, పరీక్షకు మధ్య నాలుగు రోజులుంటాయి. ఒత్తిడికి లోనవకుండా ఉత్సాహంగా పరీక్షలు రాయండి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. జిల్లా వ్యాప్తంగా 53,058 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరిండెంట్లు, డిపార్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్స్ స్క్వాడ్స్‌ను నియమించాము. పరీక్షల నిర్వణకు సంబంధించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల కోసం ఎఎన్ఎం తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

**గత ఐదేళ్లుగా ఉత్తీర్ణత శాతం ఇలా..**

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 45,747 | 42,467 | 92.83 |
| 2022 | 47,157 | 42,460 | 90.04 |
| 2023 | 47702 | 41488 | 86.97 |
| 2024 | 50,811 | 46,245 | 91.01 |
| 2025 | 51,671 | 45,386 | 87.84 |

**పదో తరగతి పరీక్షల వివరాలు..**

పదో తరగతి పరీక్షలు : మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు
పరీక్ష సమయం : ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు
పాఠశాలలు : 1024, రెగ్యులర్ విద్యార్థులు : 53,058
ప్రైవేట్ విద్యార్థులు : 1103, ఒకేష్నల్ విద్యార్థులు 3632
రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు : 255, ప్రైవేట్ పరీక్ష కేంద్రాలు : 11
మొత్తం పరీక్ష కేంద్రాలు : 255 (రెగ్యులర్, ప్రైవేట్)
స్టోరేజీ పాయింట్లు : 37

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే..**

| తేది | సబ్జెక్టు |
|---|---|
| 14 మార్చి | ఫస్ట్ లాంగ్వేజ్ |
| 18 మార్చి | సెకండ్ లాగ్వేజ్ |
| 23 మార్చి | థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్) |
| 28 మార్చి | గణితం |
| 02 ఏప్రిల్ | ఫిజికల్ సైన్స్ |
| 07 ఏప్రిల్ | బయాలాజికల్ సైన్స్ |
| 13 ఏప్రిల్ | సోషల్ స్టడీస్ |
| 15 ఏప్రిల్ | ఓఎస్ఎస్‌సీ మెయిన్(లాంగ్వేజ్ పేపర్ -1) |
| 16 ఏప్రిల్ | ఓఎస్ఎస్‌సి మెయిన్ (లాంగ్వేజ్ పేపర్ -2) |

# రామాయణంను తెలుగులో అనువదించిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 13): రామాయణాన్ని తెలుగులో అనువదించిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ అని నియోజకవర్గం శాలివాహన సంఘం అధ్యక్షులు ఎగిరిశెట్టి బాలయ్య,జిల్లా నాయకులు జాపాల సుధాకర్‌లు అన్నారు. మొట్ట మొదటి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 586 జయంతి వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం కుమ్మర (శాలివాహన) సంఘం మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి రవి అధ్యక్షతన జయంతి కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు బాలయ్య, జాపాల సుధాకర్,సర్పంచ్ సరికొండ పాడు, ఉపసర్పంచ్ మమత వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు నిమ్మ రాజశేఖర్‌రెడ్డి, సిరిగిరి కవిత, కుమ్మర సంఘం నాయకు లు ముఖ్య అతిథులుగా పాల్గొని మొల్ల విగ్రహానికి పూలమాలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... నాడు అభ్యుదయ భావాలు కలిగిన మాతృమూర్తి స్త్రీకి విద్య అవసరం లేదన్న నాడు తన కలంతో విజయ నగర సామ్రాజ్యానికి చెందిన ప్రముఖ కవులు, ఆస్థాన పండితుల సమక్షంలో సంస్కృతంలో ఉన్న వాల్మికి రామాయణాన్ని తెలుగులో సరళంగా అనువాదం చేసి ప్రశంసలు పొందిందని పేర్కొన్నారు. బాలయ్య మాట్లాడుతూ... మొల్లమాంబ 15 వ శతాబ్దంలో సంస్కృత రామాయణాన్ని తెలుగులోని అనువదించి ఐదురోజుల్లోనే అందరికి అర్థమయ్యే విధంగా సరళంగా రాసారని అన్నారు.కుమ్మర కుటుంబంలో జన్మించి విజయనగర సామ్రాజ్య స్థాపకులు శ్రీ కృష్ణదేవరాయ కాలం 16 వ శతాబ్దంలో గొప్ప కీర్తి సంపాధించిన మహనీయురాలు మాతృశ్రీ మొల్లమాంబ అని గుర్తు చేశారు. కుమ్మరులు సంఘటితంగా విద్య, ఆర్థిక, సమాజిక, రాజకీయ రంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలోకుమ్మర సంఘం నాయకులు కాసుల మహేందర్, సర్పంచ్‌లు ఆలూరి నరేష్, పూజ హరిబాబు,బాచుపల్లి ఉపసర్పంచ్, మండల యూత్ అధ్యక్షులు కుమ్మరి నరేష్, మాజీ సర్పంచ్ కాసుల సరేష్, వార్డు సభ్యులు కుమ్మరి మధుక ర్, రాజశేఖర్, కుమ్మరి రాజు,రవీందర్, సంఘం ప్రధానకార్యదర్శి ఆలూరి జంగయ్య, ఉపాధ్యక్షుడు కుమ్మరి సురేష్, కార్యదర్శి కుమ్మరి రమేష్,శేరిగూడె రాజు,కుమ్మరి సురేష్,జాపాల ఈశ్వర్, కోశాధికారి కుమ్మరి లింగం, ఎగిరిశెట్టి పెద్దరాజు, సుదర్శనరన్, అంజయ్య, పాత్రికేయులు ఆలూరి గణేష్, చందు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

★ అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంఈవో రాందాస్





మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 13): పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నేటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల (బాలురు), ఉన్నత పాఠశాల (బాలికలు), కస్తూరిభా పాఠశాల ఏర్పాటు చేయగా 514 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలకు నిషేధిత వస్తువులు తీసుకురావడం పూర్తిగా నిషేధించబడిందని, ముఖ్యంగా సెల్‌ఫోన్, స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇయర్ ఫోన్లు, వంటి వాటిని అనుమతించబోరని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో కేంద్రాల వద్ద అనవసరంగా గుమిగూడవద్దని పరీక్షల నిర్వహణకు సహకరించాలని కోరారు. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే ముందు తమ హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, పరీక్ష సమయానికి కనీసం అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.


# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : మండల విద్యాధికారి మనోహర్...

## రాసుమళ్లగూడలో స్వయం స్వపరిపాలన కార్యక్రమం...

ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి13): విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగాలని, తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నతంగా ఎదగాలని మండల విద్యాధికారి మనోహర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాసుమళ్లగూడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. చిన్నారి ఉపాధ్యాయులు భోధించే పాఠాలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆలకించి ప్రశ్నలకు జవాబులు చెప్పారు. విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు స్వీకరించి సందడి చేశారు. తులసిరాం, శివశంకర్,దినేష్, సాయివరుణ్, నవ్యశ్రీ, అభిషేక్ తదితరులు టీచర్స్‌గా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎఈఓగా మనోహర, డీఈఓగా అవంతిక, హెచ్ఎంగా అఖిల్‌లు బాధ్యలు నిర్వహించారు. అనంతరం వారికి ఎంఈఓ బహుమతులను అందించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఇప్పటి నుంచే శ్రద్ధాసక్తులను కనబరిచి ఉపాధ్యాయులు చెప్పే అంశాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, సర్పంచ్ పత్తి శివరాములు, ఉప సర్పంచ్ మహేందర్, ఏఏపీఈ చైర్మన్ సుభాన్, సెక్రటరీ అనూష,ఉపాధ్యాయురాలు కవిత, యూటీఎఫ్, మండల కార్యదర్శి సత్యం, మాజీ సర్పంచ్ మాధవి, వార్డు సభ్యులు శ్రీను, సౌర్య, భరత్, సహస్ర, శ్రీను, జయమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# కేశంపేట మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కేశంపేట, మేజర్‌న్యూస్ (మార్చి13): కేశంపేట మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గం రెడ్డి సంఘం అధ్యక్షుడు కొప్పుల మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కేశంపేటకు చెందిన తలసాని రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బీస కరుణాకర్‌రెడ్డి, కోశాధికారిగా పోచారం జగన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బుర్ర భూపాల్‌రెడ్డి, యారం భాస్కర్‌రెడ్డి, సంఘటిత కార్యదర్శిగా కర్రెద్ద నరేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా కొట్టం వెంకట్‌రెడ్డి, వడ్డేపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిలతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నియోజకవర్గ కోశాధికారి నరసింహ్మారెడ్డి, కేశంపేట మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎన్నం శ్రీకాంత్‌రెడ్డి, కె. శ్రీకాంత్‌రెడ్డి, హరీష్‌రెడ్డిలతో పాటు పలు గ్రామాల రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ సమతావెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి13): మున్సిపల్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో హౌసింగ్ బోర్డు కాలనీలో మున్సిపల్ కమిషన్ వెంకటేశం, కౌన్సిలర్ అత్తెల్లి మనీషాఅనంత్‌రెడ్డితో కలిసి శుక్రవారం పర్యటించారు. పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించి వీధుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని కార్మికులతో తొలగింపజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని, ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని కోరారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన ఉండాలని, స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజాఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, క్రిష్ణనాయక్, వార్డు ఆఫీసర్ చంద్రకాంత్, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సాయికిరణ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఆశోక్, గణేష్, శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఫలాలను అర్హులకు అందించేందుకు కృషి చేస్తా...

ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందునాయక్...



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి13):ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులందరికి అందించేందుకు కృషి చేస్తా అని ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందునాయక్ అన్నారు. శుక్రవారం గ్రామంలోని అర్హులకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. మొదటి విడతలో 9మందికి మంజూరు కాగా రెండో విడత 5మందికి మంజూరు అయ్యాయి అని మరో 15మంది ఇండ్లు లేని వారికి మంజూరు కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లా అని ఆయన సానుకూలంగా స్పందించి అర్హులకు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తె లిపారు. ప్రభుత్వం నుంచి అందే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు చేరేలా చూస్తానని అన్నారు. గ్రామంలో మౌళిక వసతుల కల్పనతో పాటు అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా రూపొందిస్తా అని అందరి సహకారంతో గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందిస్తా అని తెలపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీలత, నాయకులు భీమ్లా నాయక్, బోజ్యానాయక్, గజేంద్ర, గ్రామ సంచాయతీ వార్డుల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు షీ టీమ్స్ : ఎస్ఐ శ్యామ్ సుందర్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి13): మహిళల రక్షణకు షీటీమ్స్ పని చేస్తుందని షీ టీమ్ ఎస్ఐ బి. శ్యామ్ సుందర్ అన్నారు. చేవెళ్ల డివిజన్ షీటీమ్స్ ఆధ్వర్యంలో జేబీఆర్ ఆర్కిటెక్చర్, జేబీ ఫార్మసీ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, వేధింపుల నివారణ, మహిళల రక్షణకు షీటీమ్స్ పని చేస్తుందన్నారు. మహిళలు వేధింపులు గురైతే హెల్ప్‌లైన్, ఫిర్యాదు వ్యవస్థలను వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాను మంచి విషయాల కోసం ఉపయోగించుకోవాలని, ఎవరైన అనుమానాస్పదంగా, అనుచిత ప్రవర్తనగా కనిపిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గాయత్రి, షీటీమ్స్ సిబ్బంది ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## ప్రాణం తీసిన అప్పు

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మార్చి 13 :-** అప్పు ఇచ్చిన వ్యక్తులు ఇంటికి వెళ్లి అప్పు అడగడంతో మనస్థాపం చెంది విషం తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు సిరిగిరి పెట్ గ్రామానికి చెందిన( అగ్గనూర్ లక్ష్మి 38 సంవత్సరాలు మృతురాలు) అదే గ్రామానికి చెందిన అనుమంత్ రెడ్డి దగ్గర తప్పుగా లక్ష రూపాయలు తీసుకున్నట్లు ఇట్టి విషయంపై హనుమంత్ రెడ్డి, వారివారి భార్య మృతురాలి ఇంటికి వెళ్లి అడగగా శుక్రవారం మధ్యాహ్నం గుర్తుతెలియని మందు( విషం ) సేవించి ఆత్మహత్యకు పూలుకుంది విషం తెలుసుకున్న కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు దీనితో కర న్ కోట్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి విచారణ చేపట్టారు భర్త వీరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు

## కడుపునొప్పి భరించలేక ఉరేసుకొని ఓ మహిళ ఆత్మహత్య

▶▶ ఎస్సై వెల్లడి

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మార్చి 13:-** కడుపునొప్పి భరించలేక ఇంట్లో దులానికి ఉరేసుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన కరణ్ కోట్ పోల?సస్టేషన్ పరిధి చెంగోల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో చోటుచేసుకుంది.పోలీసు లు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చెంగోల్ కు చెందిన బైండ్ల లక్ష్మి (52 )గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం జీవనం కొనసాగిస్తుంది గత ఆరు నెలల నుండి కడుపునొప్పి కీళ్ల నొప్పులు అధికమవడంతో హైదరాబాద్ తాండూరు ఆసుపత్రిలో చూపించిన నయ్యం కాకపోవడంతో శుక్రవారం నొప్పి భరిం చలేక ఇంట్లో దులానికి తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడింది గమనించిన కుటుంబ సభ్యులు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అయితే, కడుపు నొప్పితోనే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కుటుంబసభ్యులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మానవత్వం పరిమళించిన వేళ

▶▶ కొడుకు పుట్టినరోజు...వృద్ధులకు వికలాంగులకు మానవత్వంతో సహాయం



కీసర, మేజర్ న్యూస్,(మార్చి 13): కొడుకు పుట్టినరోజు నలుగురికి ఒక్కపూటైన భోజనం పెట్టాలి అనుకున్నాడు. అనుకున్నదే ఆలస్యం కీసరలోని మానసిక వికలాంగులకు, వృద్దులకు సహాయం చేసేందుకు ముందుకువచ్చారు కీసర సెరినిటీ పాఠశాల పీఈ టి వెంకటేష్ యాదవ్. కీసరలోని మానసిక వృద్ధ వికలాంగులను కలసిన వెంకటేష్ యాదవ్ వారి పరిస్థితిని గమనించి మానవత్వంతో క్వింటాలు బియ్యం, వారం సరిపడ కూరగాయలు అందించారు.కార్యక్రమంలో మచ్చాని రాజు యాదవ్, ముద్దం మల్లేష్ యాదవ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలి


▶▶ సాయి పేట శ్రీనివాస్





**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 13):** యువత స్వయం ఉపాధి అవకాశాలు ఎంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన లాండ్రీ డ్రై క్లీనింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రతి యువకుడు సొంత వ్యాపారం ప్రారంభించి తనతో పాటు మరో నలుగురికి ఉపాధి అవకాశం కల్పించాలని, ఆర్థికంగా తాను ఎదుగుతూ మరో నలుగురికి చేయూతనివ్వాలని అప్పుడే మనతోపాటు,గ్రామం, రాష్ట్రం,అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్,పసాలా ఫిలిప్స్,వడ్డే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళా సంఘాలను మోసం చేసిన వివోఏ






Statement Summary : 01-07-2025 To 13-03-2026
Brought Forward 35,057.15CR | Dr Count 5 | Cr Count 13 | Total Debits 13,43,637.92 | Total Credits 18,16,619.00 | Closing Balance 5,08,038.23CR
---END OF STATEMENT---

**చౌడాపూర్,మేజర్ న్యూస్( మార్చి 13):** చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ భారతీయ స్టేట్ బ్యాంక్ పరిధిలో ఉన్న 80 నుంచి 90 డ్వాక్రా మహిళా సంఘాల వివోఏ శ్రీనివాస్ భారీ మోసానికి పాల్పడడం జరిగింది.డ్వాక్రా మహిళా సంఘాలపై వివోఏ శ్రీనివాస్ సంఘ సభ్యులకు తెలియకుండానే వారిపై సిసిఎల్ లోన్లు అంతేకాకుండా లోన్లు ఇప్పిస్తూ బ్యాంకులో డిపాజిట్ చేయాలని 1 లక్ష నుంచి 2 లక్షలు వసూలు చేసి తనే తీసుకోవడం,15 లక్షలు లోను ఇప్పించి వారికి 10 లక్షల మాత్రమే ఇవ్వడం ఇలా అన్ని సంఘాలపై వసూలు చేసి భారీ మోసానికి పాల్పడడం జరిగింది.మహిళా సంఘాలకు అకౌంట్ బుక్కులు కానీ మెయింటెనెన్స్ రిజిస్టర్,మినిట్స్ బుక్స్ ఏమి ఇవ్వకుండా తన దగ్గరే పెట్టుకుంటూ తన ఇష్టానుసారంగా డబ్బులు విత్ డ్రా చేయడం బ్యాంకుకెళ్లి అన్ని తానే చేసి మహిళా సంఘాలకు తెలియకుండానే విత్ డ్రా చేసుకొని తీసుకున్నాడు అని పలువురు మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తూ వారి డబ్బులు వారికి ఇప్పించాలని పలువురు మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులు స్పందించి మా డబ్బులు మాకు ఇప్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

# పేదలకు మహిళా కుటుంబాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి ఒక భరోసా

▶▶ మహిళ ఆడపడుచులకు భరోసా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్

▶▶ ముస్లిం సోదరులకు. రంజాన్ తోఫా( గిఫ్ట్ పంపిణీ..

▶▶ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మార్చి 13:-** తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలన లో మహిళలకు పెద్దపీట వేస్తుందని ఆడపిల్లలకు అండగా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు శుక్ర వారం తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి తో పాటు రంజాన్ తోఫా( గిఫ్ట్) కార్యక్రమం తాండూరు తాసిల్దార్ తారా సింగ్ పర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలనలో మహిళలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రతిదీ మహిళల పేరు మీదనే పథకాలను ప్రవేశపెడతామని అన్నారు ముందుగా ఉగాది, రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు ఉగాది రంజాన్ ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలన షాదీ ముబారక్ కళ్యాణ పథకం ద్వారా తాండూరు మండల తాండూర్ పట్టణ 133 మంది లబ్ధిదారులకు గాను ఒక్క కోటి 33 వేల 15 వందల 428 లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ప్రభుత్వానికి ఎంత ఇబ్బందులు ఉన్నా నిరుపేద మహిళ కుటుంబాలకు అందించడం జరుగుతుందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అవుతుందని, డ్వాక్రా గ్రూపు మహిళలకు బ్యాంకుల ద్వారా రుణం అందించడం జరుగుతుందన్నారు పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ గిఫ్ట్ లను అందించడం జరిగిందన్నారు తాండూరు నియోజకవర్గంలోని 1250 గిఫ్టులను నిరుపేద కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు ఈనెల 16న. తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్ లో ప్రభుత్వం తరపునుండి ఈఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని ముస్లిం సోదరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు పేద మధ్యతరగతి ముస్లిం సోదరులు పండుగను సంతోషంగా జరుపుకునేందుకు రంజాన్ తోఫా అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజ బాల్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె నాగప్ప, ప్రభాకర్ గౌడ్, రవీందర్ గౌడ్, మేస్త్రి శ్రీనివాస్, స్వరూప వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రజాక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉదయ భాస్కర్ రెడ్డి, తాండూరు మండల సర్పంచులు చంద్రవంచ సుదర్శన్ రెడ్డి, చిట్టి ఘనపూర్ విజయ్ పటేల్, మల్కాపూర్ సర్పంచ్ పండరి, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, తాండూర్ ముస్లిం వెల్ఫర్ అధ్యక్షులు కమల్ అత్తర్,కౌన్సిలర్లు శ్రీకాంత్, వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు

▶▶ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13):** రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వందతులను కూడా నమ్మవద్దని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గ్యాస్ నిలువలు, సరఫరాపై ఎల్పీజీ డీలర్లు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యుద్ధం ప్రభావం వలన జిల్లాలో ఎలాంటి ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, ఇంతకు ముందు గ్యాస్ బుక్ చేసుకున్నా తరువాత సరఫరా ఉన్నట్లే ప్రస్తుతం కూడా అదే విధంగా గ్యాస్ సరఫరా ఉంటుందన్నారు. జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, గృహ అవసరాలకు వినియోగించే ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ఎలాంటి కొరత లేదని ఆయన తెలిపారు . జిల్లా ప్రజలు గ్యాస్ పై వస్తున్న అవాస్తవాలను, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్బన్ ప్రాంతాలకు చెందిన వారు 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒక సారి చొప్పున గ్యాస్ బుక్ చేసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్యాస్ బ్లాక్ మార్కెట్ చేసినట్లు తమ దృష్టికి వస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఏదేని సమస్యలు అధికారుల దృష్టికి వచ్చినట్లయితే తనకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... గ్యాస్ సరఫరా సందర్భాల్లో శాంతి భద్రతను కాపాడిన బాధ్యత పోలీసు అధికారుల దన్నారు. గ్యాస్ బ్లాక్ మార్కెట్ కాకుండా నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్డీవో వాసుచంద్ర, డిసిఎస్ఓ సుదర్శన్, డీఎంసిఎస్ మురళి కృష్ణ, డీఎంహెచ్ఓ స్వర్ణ కుమారి, డిఇఓ రేణుకాదేవి, డిబిసిడిఓ మాధవ రెడ్డి, డీఏఓ రాజారత్నం, డిడబ్ల్యుఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా నడుచుకోండి..ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు

▶▶ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన ▶▶ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా రక్తదాన శిబిరం





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 13): సమాజంలో బాధ్యతగా పనిచేయండి, మీ పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసుకోండి తప్పుడు రిపోర్టులు ఇవ్వకండని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వైద్యులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు సూచించారు. షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో బుగ్గారెడ్డి ఆసుపత్రి, తెలంగాణ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ల (టిడిఎ) ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల నిర్వాహకులు, వైద్యులు తమ ఆశలు తగ్గించుకొని సామాన్యులకు వీలైనంత తక్కువ ధరకు వైద్యం అందించాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్లు గతంలో తప్పుడు రిపోర్టు ఇచ్చిన కారణంగా ఒక చిన్నారి మరణించడం జరిగిందని, అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. వైద్యులను రోగులు రెండో దైవంగా భావిస్తారని, అలాంటి రోగుల విషయంలో డబ్బులకు కక్కుర్తి పడకుండా కొన్నిసార్లు సేవ భావంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. కొన్ని కార్పొరేట్ హాస్పిటల్లో చనిపోయాక కూడా బ్రతికున్నాడని ఆశపెట్టి డబ్బులు వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. అలాంటి స్థాయికి దిగజార వద్దని సూచించారు. ఇంత కష్టపడి చదివిన వైద్యులు సమాజానికి ఉపయోగపడాలని ఆయన సూచించారు. డాక్టర్ అనురాగరెడ్డి తాత బుగ్గారెడ్డి ఈ రోజున లేకపోయినా ఆయన పేరుమీద ఇక్కడ ఓ ఆసుపత్రి ఉందని గుర్తు చేశారు. ఆసుపత్రి సమాజానికి ఉపయోగపడేలా, తాతకు పేరు తెచ్చేలా ఉండాలని అన్నారు. ల్యాబ్ టెక్నిక్ అసోసియేషన్ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. అనవసరమైన టెస్టులతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. డబ్బు ఎలాగైనా సంపాదించవచ్చని, కానీ రాష్ట్రపతిగా ఉండి కూడా రూపాయి సంపాదించుకొని అబ్దుల్ కలాంకు, అడ్డగోలుగా దేశాన్ని కొల్లగొడుతున్న ఆదాని, అంబానీలకు తేడా ఉంటుందని గుర్తు చేశారు. అబ్దుల్ కలాం, గాంధీ, నెహ్రూ లాంటి మహనీయులను మనం ఎందుకు గౌరవిస్తామో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ తనకంటే, అందరికంటే గొప్ప వ్యక్తి ఇక్కడ ఉన్న వాళ్ళలో యువసత్తా లక్ష్మణ్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ చేసే పనిలో తమ స్వార్థం చూసుకుంటారని, కానీ ఎలాంటి స్వార్థం లేకుండా రక్తదానం చేస్తూ ప్రాణాలు కాపాడుతూ జనం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నాడని అభినందించారు. అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్, పోలీసు శాఖ, జర్నలిస్టులు చేసే సేవలకు వెలకట్టలేమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మంచి మార్గంలో, నిజాయితీగా ముందుకు వెళ్లే వారికి తాను పూర్తిస్థాయిలో అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

జాగ్ర త్తగా రిపోర్టులు ఇవ్వాలి – డాక్టర్ విజయలక్ష్మి

ల్యాబ్ టెక్నీషియన్ పై ఎంతో గురుదరమైన బాధ్యత ఉంటుందని దయచేసి వారు తప్పుడు రిపోర్టులు ఇవ్వొద్దని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి హితవు పలికారు. కొంతమంది లాప్ టెక్నీషియన్లు అనుభవలేమితో పేషంట్లకు తప్పుడు రిపోర్టులు ఇచ్చారని దీనివల్ల తప్పుడు వైద్యం వారికి అందుతుందని దానివల్ల ప్రాణాపాయ పరిస్థితి వస్తుందని అన్నారు. చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బస్వం మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ తెలిపారు. అందరూ కలిసికట్టుగా నాణ్యమైన సేవలు అందించాలని తప్పుడు రిపోర్టుల వల్ల ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని తెలిపారు. మున్సిపాలిటీ నుండి అసోసియేషన్ కోసం తమ వంతు సహకారం ఎల్లవేళలా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, మురళి మోహన్ అప్పి, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు అరవింద్, షాద్ నగర్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అమరేంద సురేష్, నవీన్ చారీ, పండు నాయక్ లాలు నాయక్ రాజేష్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు ఇకలేరు

▶▶ గుండెపోటుతో నిద్రలోనే కన్నుమూత ▶▶ తీవ్ర సంతాపం ప్రకటించిన నేతలు



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు(83) కన్నుమూశారు. ఉదయం నిద్రలో నుండి లేచిన ఆయన మొఖం కడుక్కున్న పిదప నలతగా ఉందని మళ్లీ పడుకుని గుండెపోటుతో నిద్రలోనే కన్నుమూశారు. గత జూలై నెలలో ఆయన భార్య ముత్యాలమ్మ మరణించారు. 1989 నుండి 1999 వరకు సిపిఎం పార్టీ నుండి దశాబ్దకాలం పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా ఆయన ప్రజలకు సేవలందించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయన చిన్న కుమారుడు కొండిగారి త్రిలోక్ కుమార్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్‌గా బీఆర్ఎస్ పార్టీ నుండి విజయం సాదించారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన ఆయన కుమారులు కిరణ్, త్రిలోక్ కుటుంబాలతో కలిసి ఆయన ఇబ్రహీంపట్నం బృందావన్ కాలనీలో నివసిస్తున్నారు. ముగ్గురు కుమారులలో పెద్ద కుమారుడు అరుణ్



కుమార్ అనారోగ్యంతో కొంతకాలంక్రితం మృతిచెందారు. నిజాయితీకి నిలువుటద్దంలా ప్రజలకు నిస్వార్థ సేవలందించిన కొండిగారి రాములు గారి ఆకస్మిక మృతి పట్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తీవ్ర ధిగ్ర్భాంతి వ్యక్తంచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి తపించిన అభ్యుదయవాదిని కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వారి కుటుంబానికి అండగా నిలబడతామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు కొండిగారి రాములు మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేశారు.

## అస్తమించిన ప్రజా నాయకుడు..

★మాజీ ఎమ్మెల్యే రాములకు కాంగ్రెస్ నాయకుల నివాళి

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 13) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి రెండు సార్లు నిస్వార్థంగా సేవలందిన మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ..కొండిగారి రాములు పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండి పోరాడే నాయకుడని, ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు, నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని అన్నారు. ప్రజల పట్ల అపారమైన ప్రేమతో సేవలు అందించిన ఆయనను ఎప్పటికీ మర్చిపోలేమని తెలిపారు. కొండిగారి రాములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానూ భూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల వెంటటేష్, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, లక్ష్మా నాయక్, వెదిరే సికిందర్ రెడ్డి, జవహర్ లాల్, కిషన్ నాయక్, కుకుడాల నరేందర్ రెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.



## హరీష్‌రావును కలిసిన 2వ వార్డు కౌన్సిలర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి13)ః చేవెళ్ల మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొంది బాధ్యతలు తీసుకున్న డప్పు సువర్ణచందు శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ...ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. చేవెళ్ల మున్సిపల్ 2వ వార్డు అభివృద్ధికి తమ సహకారం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు శెట్టి రమేష్, ఊరడి నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ వితలయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు భయాన్ని వీడాలి : సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్‌గౌడ్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి13)ఃవిద్యార్థులు పరీక్షల సమయంలో భయాన్ని వీడాలని ఆలూరు సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్‌గౌడ్ ప్యాడ్లు, స్కేల్స్, పెన్నులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. ఆలూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉతీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు శారధ, సీఆర్పీ శంకర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన క్రైస్తవులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి13)ఃరంజాన్ మాసం సందర్భంగా క్రైస్తవ సోదరులు రాంచందర్, హనోక్, భీంరాజ్, ప్రభాకర్‌లు గురువారం రాత్రి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ వింధు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తమవంతుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ వింధు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫైండ్ల మదుసూదన్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాలపల్లి నర్సింహులు, న్యాయవాది గోపాల్‌గౌడ్, టీచర్ అంజయ్య తదిరులు ఉన్నారు.


## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 13): పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారులు దీప్తి, షాహిన్‌షేక్, సంధ్యారాణిలు తెలిపారు.వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కందుకూరు, చిప్పలపల్లి, ముచ్చర్ల, నేదు నూరు, లేమూర్, రాచులూరు ,మీర్‌ఖాన్‌పేట్, గ్రామాలలో పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో భాగంగా 690 ఆవులు,264 గేదెలకు టీకాలు వేసామని, 68 మంది రైతులు లబ్ది పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పదో తరగతి పరీక్షలకు శ్రీకారం

- పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి:
- మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా డీఈఓఐ. విజయకుమారి
- సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ 8008003453
- 903 పాఠశాలల నుంచి 49,999 మందివిద్యార్థులు
- 237 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు



పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు..(ఫైల్ ఫోటో)

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నేడు (మార్చి 14) నుంచి ప్రారంభమయ్యే ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఐ. విజయకుమారి తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, అత్యవసర వైద్య సహాయం వంటి కనీస సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 903 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మొత్తం 49,999 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 1,032 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 237 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు కొనసాగుతాయి. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.



**ప్రశ్నపత్రాల భద్రత:**

పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,834 మంది సిబ్బందిని నియమించారు. వీరిలో 2,769 మంది ఇన్విజిలేటర్లు, 10 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, ఒక చీఫ్ సూపరింటెండెంట్, 25 మంది జాయింట్ కస్టోడియన్లు, 21 మంది అదనపు కస్టోడియన్లు, 8 మంది రూట్ అధికారులు ఉన్నారు. కస్టోడియన్, జాయింట్ కస్టోడియన్ల ద్వారా ప్రశ్నపత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లకు భద్రంగా తరలించి భద్రపరిచారు. అక్కడి నుంచి ఎనిమిది మార్గాల ద్వారా పోలీస్ బందోబస్తుతో పరీక్షా కేంద్రాలకు తరలించనున్నారు.

**ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలి:**

విద్యార్థులు తమ హాల్‌టికెట్‌లో పేర్కొన్న పరీక్షా కేంద్రాన్ని ఒక రోజు ముందుగానే పరిశీలించుకోవాలని అధికారులు ఇప్పటికే సూచించారు. పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిధిలో బస్సులు సమయానికి నడిచేలా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్రాల పరిసరాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి సెక్షన్ 144 అమలు చేయనున్నారు.

**జిరాక్స్ కేంద్రాల మూసివేత:**

పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసివేయనున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

**విద్యార్థులకు సదుపాయాలు**

పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, పరిశుభ్రత, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి కేంద్రంలో వైద్య శాఖ నుంచి ఒక ఏఎన్ఎంను ఏర్పాటు చేశారు. మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులు పరిశుభ్రత, శానిటేషన్ నిర్వహించేలా చర్యలు చేపట్టారు. పోస్టల్ శాఖ ద్వారా ఆన్సర్ స్క్రిప్టులు సకాలంలో క్యాంప్ కార్యాలయానికి చేరేలా ఏర్పాట్లు చేశారు.

**పరీక్షలపై భయం పోయేలా చర్యలు:**

విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా రాయేలా ప్రత్యేక తరగతులు నిర్వహించామని డీఈఓ ఐ. విజయకుమారి తెలిపారు. డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తి చేసి ప్రాక్టీస్, రివిజన్ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ప్రీఫైనల్ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల సందర్భంగా ఏవైనా సమస్యలు ఎదురైతే టోల్‌ఫ్రీ నంబర్ 8008003453 కు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# సృజనాత్మక ఆలోచనలతో విద్యార్థులు ముందుకు రావాలి

- మంత్రి వివేక్
- కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఏపీ కోడ్ ఉన్నతి ఇన్నోవేషన్ మరథాన్ ప్రారంభం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 13):** విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనుల భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ పరిధిలోని ఘణపూర్ గ్రామంలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఎస్ఏపీ కోడ్ ఉన్నతి ఇన్నోవేషన్ మరథాన్ 4.0 కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కళాశాల ఛైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఏపీ కోడ్ ఉన్నతి వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, స్ట్రాటజీ డైరెక్టర్ కొమ్మూరి దివ్య శ్రీ, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, ఎడ్ నెట్ ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సందీప్ కౌర్, సన్ సంస్థ ప్రొడక్ట్ మేనేజర్ ముజాదిద్ సాద్ మహమ్మద్, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్, ఆధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13):** జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.శుక్రవారం స్థానిక పట్టణం లో గల చౌక ధరల పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాప్‌లో బియ్యం, చక్కెర, తదితర అవసరమైన సరుకుల నిల్వలను పరిశీలించారు. అలాగే సరుకులు లబ్ధిదారులకు సమయానికి అందుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వేఇంగ్ మిషన్ లో కొలతలు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది, ఎంత వరకు పంపిణి జరిగింది, ఇంకా ఎంత మిగిలి ఉంది అని పూర్తి వివరాలు డీలర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. సరుకుల బరువు, విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ,డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన




**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 13):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కొడంగల్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి పడకుండా, నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో ప్రయోగాత్మకంగా వివరించారు. అదే విధంగా అగ్నిని నియంత్రించడం, తమను కాపాడుకోవడంతో పాటు ఇతరులను రక్షించడంపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పవన్‌కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎంసీ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (మార్చ్ 13):** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి, కమిషనర్ పవన్ కుమార్ లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 3వ ,5వ వార్డుల్లో (లక్ష్మా పూర్), 4 వ వార్డు (లక్ష్మా పూర్) రోడ్లను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా జాం రవి మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్ల సహకారంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీని ముందు వరుసలో నిలిపి ఆదర్శంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ చిన్నలచ్చ సరితా శ్రీనివాస్ గౌడ్ , 3 వ వార్డు కౌన్సిలర్ కటికల శ్రీవాణి వైద్య నాథ్ , 6 వ వార్డు కౌన్సిలర్ నీరజ్ గౌడ్, 7 వ వార్డు కౌన్సిలర్ నవీన్, మేనేజర్ ఉష, శానిటరీ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్,మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికల గోపి, నాయకులు చిత్తయ్య గౌడ్,మంద స్వామి,కిసరి నర్సిములు బండి రవి, సింగం సత్యనారాయణ,శావ్ కారి, కిసరి వెంకటేష్, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు తాండూరులో మాజీ ఎమ్మెల్యే పైలెట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

- రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నీ ఏర్పాట్లు

**తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 13):** తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు ఆదివారం నాడు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు పట్టణ పరిధిలోని చెన్ గేష్ పూర్ రోడ్ మార్గంలో గల క్లాసిక్ గార్డెన్ లో ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఇఫ్తార్ విందుఏర్పాటు కు శ్రీకారం చుట్టారు ఇప్పటికే ముస్లిం పెద్దలకు, యువకులకు. పార్టీల నేతలకు సమాచారం ఇచ్చి విందుకు రావాల్సిందిగా కోరారు.


మాజీ ఎమ్మెల్యే పైలెట్

# ‘పది’ పరీక్షలకు భారీ బందోబస్తు

▶▶ కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు ▶▶ పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు బంద్ : సీపీ. సుధీర్‌బాబు

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాసేలా చర్యలు తీసుకోవాలని సీపీ సుధీర్‌బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై శుక్రవారం పోలీసు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ పరిధిలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల కోసం పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ఫ్యూచర్ సిటీ పరిధిలో సుమారు 15,764 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షా సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ల నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో... తిరిగి జవాబు పత్రాలను పంపే సమయంలో ప్రత్యేక ఎస్కార్ట్ బృందాలు రక్షణగా ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, టాబ్లెట్లు, స్మార్ట్ వాచ్‌లు, పెన్ డ్రైవ్‌లు. ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావడం పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా చేరడాన్ని నిరోధించడానికి సెక్షన్ 163 (పూర్వపు 144 సెక్షన్) కింద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. పేపర్ లికేజీ పుకార్లను అరికట్టడానికి స్పెషల్ స్క్వాడ్స్, ముఫ్తీ పోలీసులు నిరంతరం నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మహేశ్వరం, షాద్‌నగర్,చేవెళ్ల జోన్ల నుండి ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు




చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడైనా అక్రమాలు లేదా మాల్ ప్రాక్టీస్ జరిగినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసులకు సహకరించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆయన కోరారు.



# కార్పొరేట్ సామాజిక బాధ్యతతో ప్రభుత్వ విద్యకు తోడ్పాటు

## కీసరగుట్ట టీజీఆర్ఎస్‌లో రూ.10 లక్షలతో రెండు తరగతి గదుల నిర్మాణం



కీసర, మేజర్ న్యూస్ (మార్చి 13):ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు కీలకంగా నిలుస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ (టి.జి.ఆర్.ఎస్ డ జె.సి.), కీసరగుట్టలో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు. అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వాలెన్స్ మాలిక్యూల్ (సీఎస్సార్ నిధులతో సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఈ రెండు నూతన తరగతి గదులను నిర్మిస్తున్నారు. విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు కల్పించి, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా చేయడం ఈ




నిర్మాణాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాలెన్స్ మాలిక్యూల్ డైరెక్టర్ స్వామి బాలచంద్ర హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అభయ ఫౌండేషన్ ప్రతినిధి భాగారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా నాణ్యత పెంపొందించేందుకు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి. నర్సింహ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలాంటి సహకార కార్యక్రమాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు.

# ముగిసిన ఇంటర్ పరీక్షలు..

▶▶ ఇంటి బాట పట్టిన విద్యార్థులు ▶▶ చివరి రోజు కిటకిటలాడిన బస్టేషన్లు ▶▶ కిటకిట లాడిన ఆర్టీసీ బస్సులు





రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : ఫిబ్రవరి 25న ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు శుక్రవారం ముగిశాయి. ఏడాది పాటు చదివి పరీక్షలు రాసిన విద్యార్థులు.. ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు సంతోషంతో పరీక్ష కేంద్రాల వద్ద సందడి చేశారు. స్నేహితులతో పరీక్షలు రాసిన తీరును పంచుకున్నారు. కేంద్రాల వద్ద కేరింతలతో స్నేహితులకు వీడ్కోలుపలికారు. హాస్టళ్ల నుంచి తమ స్వగ్రామాలకు బయల్దేరారు. దీంతో బస్టేషన్లు రద్దీగా మారాయి. ఒక్కసారిగా విద్యార్థుల రాకతో సందడిగా మారింది. బస్సులన్నీ ప్రయాణీకులతో కిక్కిరిసిపోయాయి.

# టేకుచెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## ఫారెస్టు కార్యాలయంలో ఫిర్యాదు చేసిన రైతు కొండాపురం స్వరూప



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః తన భూమిలోని టేకు చెట్లను అక్రమంగా తొలగించిన వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వికారాబాద్ మండలం పీరంపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతు కొండపురం స్వరూప భర్త కొండాపురం నర్సింలు శుక్రవారం వికారాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారికి పిర్యాదు చేయడం జరిగింది. బాధితురాలు పిర్యాదులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పీరంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 30లో స్వరూపకు 1:20 ఎకరాల భూమి కలదు. ఇట్టి భూమిలో గత 18 సంవత్సరాల క్రితం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చిన టేకు చెట్లను పెంచడం జరిగింది. అట్టి చెట్లను అదే గ్రామానికి చెందిన దానమొల్ల వేణుగోపాల్ తండ్రి భీమయ్య, మాసన్నగారి సురేష్ కుమార్ తండ్రి అనంతయ్య, తమ్మలి సత్యనారాయణ తండ్రి బుచ్చయ్య అనే వ్యక్తులు శుక్రవారం జెసిబి సహాయంతో చెట్లను తొలగించారు. మాపై కక్షపూరితంగా చేసిన ఈ చర్య పట్ల తగు న్యాయం చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 13): కడ్తాల్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి జహంగీర్‌బాబా, వార్డుసభ్యురాలు నూర్జహాన్‌బేగంల ఆధ్వర్యంలో రంజాన్ మాస ఉపవాస దీక్షలను పురస్కరించుకొని శుక్రవారం కడ్తాల్ మండల ముస్లీం, మైనార్టీలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతినాయక్, సి.ఐ గంగాధర్, ఎస్.ఐ వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లీం, మైనార్టీలకు ఇఫ్తార్ విందుతో ఉపవాసదీక్షలను విరమణ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మాముదిరాజ్, ముస్లీం, మైనార్టీ నాయకులు జావేద్, స్థానిక నాయకులు అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ గ్యాస్‌కు కొరత లేదు.. వదంతులను నమ్మొద్దు : జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లాలో ఎల్.పి.జి గ్యాస్ కొరత లేదని జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని, వందతులను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడనుందని వస్తున్న వార్తలను ప్రజలు నమ్మవద్దని, యుద్ధం ప్రభావం వలన జిల్లాలో ఎలాంటి ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, ఇంతకు ముందు గ్యాస్ బుక్ చేసుకున్నా తరువాత సరఫరా ఉన్నట్లే ప్రస్తుతం కూడా అదే విధంగా గ్యాస్ సరఫరా ఉంటుందని, ఎలాంటి జాప్యం ఉండదని, జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, గృహ అవసరాలకు వినియోగించే ఎల్.పి.జి గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ఎలాంటి కొరత లేదని తెలుపుతూ, జిల్లా ప్రజలు గ్యాస్‌పై వస్తున్న అవాస్తవాలను, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.

# పూలపల్లి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం




గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 13) బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా హైదర్ షాకోట్ డివిజన్ పరిధిలోని సాయి హర్ష నగర్ కాలనీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ.. బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ పూలపల్లి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి నివేదిక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మార్చి 13)**: లక్ష్యాలకు అనుగుణంగా ఏప్రిల్ 20 లోపు ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, వేసవిలో చేపట్టాల్సిన కార్యచరణ ప్రణాళిక, 99 రోజులపాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి నివేదిక అంశాలపై హౌసింగ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మంజూరైన 12863 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 8546 ఇండ్లు గ్రౌండింగ్ చేయబడ్డాయని, మంజూరు అయిన ప్రతి ఇల్లు గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 621 గుడిసెలు ఉన్న గ్రామాలు ఉన్నాయని, వీళ్ళందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రత్యేక కార్యాచరణకై నివేదికలు సమర్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికీ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి ఇండ్ల నిర్మాణాలు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ నిధులతో వివిధ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిపిఓ కు కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రం చేస్తూ నాణ్యమైన త్రాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. నీటి సమస్య తలెత్తే గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా నిర్దేశించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, సురేష్, హౌసింగ్ పీడీ సయ్యద్ మొక్రం బాబా తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త వెలుగులు..

- **డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్**

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 13)**: ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త వెలుగులు తీసుకువచ్చిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారంకుల్కచర్ల మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటిని స్థానిక సర్పంచ్ శకుంతల కేశవులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజలకు గృహ వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సొంత ఇల్లు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ లు రవీంద్ర పవర్, వెంకటయ్య, ఉప సర్పంచ్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# షెడ్యూల్డు కులాల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (మార్చి 13)**: వికారాబాద్ జిల్లా లోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందిచాలనే లక్ష్యంతో షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, వికారాబాద్ జిల్లా వారు ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26 క్రింద రూ.1.00 లక్ష రూపాయల వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు (90% సబ్సిడీ), రూ.3.00 లక్షల విలువ గల (త్రిచక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/ గూడ్స్) వాహనాలు (70% సబ్సిడీ) మరియు రూ.3.00 నుండి రూ.7.00 లక్షల (రూ.5.00 లక్షల వరకు 60% సబ్సిడీ) విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ భాగాల యూనిట్లను లోన్ల క్రింద ప్రకటించడం జరిగింది.వయస్సు 21-50 సం,,లు కల అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు మరియు 21-60 సం,,లు కల అభ్యర్థులు భూసంబంధ, వ్యవసాయ/ సోలార్ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఇల్లా కలెక్టర్ దీపక్ తివారి కోరారు. అభ్యర్థి సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు మరియు



పట్టణ/ మున్సిపాలిటీ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షలు మించి ఉండరాదు. మీ-సేవ నుండి పొందిన కులం మరియు ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్ మరియు ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (ఈఖీఅ అజీటట), డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన దారిద్ర రేఖకు దిగువన కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనగలరు. అర్హత మరియు ఆసక్తికల షెడ్యూల్డు కులాల అభ్యర్థులు TGOBMMS ఆన్లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. ఈ నమోదు ప్రక్రియ తేదీ.17.03.2026 నుండి 24.03.2026 వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్.సి.కార్పోరేషన్ కార్యాలయం, వికారాబాద్ జిల్లా, రూమ్ నెం.ఎస్-11-12, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా ఆఫీసుల కార్యాలయము, కలెక్టరేటు నందు సంప్రదించగలరు. ఇతర వివరములకు 08416-255866 నందు సంప్రదించవలసినదిగా తెలిపారు.

# ప్రజాపాలనకు అర్థంలేని పరిపాలన

- మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో కరెంటు స్తంభం ఎక్కిన కౌన్సిలర్

**మేడ్చల్, మేజర్ న్యూస్, (మార్చి 13)**: ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం బహిర్గతమైంది. గ్రామంలో జరిగిన శ్రీ రంగనాయక స్వామి, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వీధి దీపాల ఏర్పాటు చేయాలని ముందుగానే మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చినా స్పందించలేదని గ్రామస్తులు తెలిపారు. దీంతో 17వ వార్డు కౌన్సిలర్ దాది నరసింహ స్వయంగా కరెంటు స్తంభం ఎక్కి వీధి దీపాలను అమర్చారు. ఈ ఘటనను చూసిన గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధి స్వయంగా స్తంభం ఎక్కి పనులు చేయాల్సిన పరిస్థితి రావడం ఏమిటని మున్సిపల్ సిబ్బంది పనితీరుపై విమర్శలు వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న కొందరు ఈ ఘటనను ఫోటోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో పంచుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దాది నరసింహ మాట్లాడుతూ,.. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి గ్రామానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తానే ముందుకు వచ్చి వీధి దీపాలను ఏర్పాటు చేశానని తెలిపారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడం తనకు ఆనందంగా ఉందన్నారు. మరోవైపు స్థానిక వార్డు అధికారిపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది సమయానికి స్పందించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని వారు పేర్కొన్నారు.



కరెంట్ పోల్ ఎక్కిన కౌన్సిలర్

# వేద సంప్రదాయ పరిరక్షణకు కట్టుబాటు

- **కీసరగుట్ట వేద విజ్ఞాన పీఠాన్ని సందర్శించిన తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు**



**కీసర, మేజర్ న్యూస్ (మార్చి, 13)**: కీసరగుట్టలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. 1981 సంవత్సరం నుంచి కొనసాగుతున్న ఈ వేద విద్యా పీఠంలో ప్రస్తుతం 132 మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు,... విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న విద్యా విధానం, వసతి సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో వేద విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. వేదాలను అభ్యసిస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. వేద విద్యాభివృద్ధి కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్కు సూచించారు. వేద సంప్రదాయాన్ని కొనసాగించే దిశగా విద్యా పీఠం మరింత అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.

# జాతీయ రహదారి పక్కన వ్యర్థాలకు నిప్పు

- పొగతో కొద్దిసేపు నిలిచిన వాహనాలు



**మేడ్చల్ మేజర్ న్యూస్, (మార్చి 13)**: మేడ్చల్ సమీపంలోని ఎన్హెచ్ 44 జాతీయ రహదారి పక్కన వ్యర్థాలకు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. దాంతో దట్టమైన పొగలు వ్యాపించి కొంతసేపు వాహనాల రాకపోకలు అంతరాయం కలిగాయి. వివరాల్లోకి వెళే అత్వెల్లి గ్రామ సమీపంలో ఎన్హెచ్?44 జాతీయ రహదారి పక్కన కొంతకాలంగా ప్రైవేటు కంపెనీలకు చెందిన వ్యర్థపదార్థాలను రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు తీసుకొచ్చి పడేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం కూడా అక్కడ వ్యర్థాలను పడవేసి నిప్పు అంటించడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. మంటలతో పాటు దట్టమైన పొగలు ఎగసిపడడంతో రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలు కొద్దిసేపు నిలిచిపోయాయని స్థానికులు వెల్లడించారు. జాతీయ రహదారి పక్కన వ్యర్థాలను అక్రమంగా పడవేయడాన్ని అరికట్టాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# నేడు ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలు


- పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి: మండల విద్యాధికారి కమలాకర్



**శామీర్పేట, మేజర్ న్యూస్, (మార్చి 13)**: నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు శామీర్పేట మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి కమలాకర్ తెలిపారు. మండలంలోని 7 పరీక్షా కేంద్రాల్లో 25 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన పేర్కొన్నారు. మొత్తం 1,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వైద్యసేవలు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మండలంలోని శామీర్పేట, తూముకుంట, అలియాబాద్, హాకింపేట్ స్పోర్ట్స్ స్కూల్, తూముకుంట విజ్ఞాన భారతి, మజీద్పూర్ శ్రీ చైతన్య, అలియాబాద్ సెయింట్ జోసెఫ్ హైస్కూల్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు లేదా తల్లిదండ్రులకు ఏవైనా సందేహాలు ఉంటే 7893276636 నంబర్కు సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని మండల విద్యాధికారి కమలాకర్ సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే మాతృమూర్తికి మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ నేతల నివాళి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 13): కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ మాతృమూర్తి గుర్కా మంగమ్మ గత పదిరోజుల కిందట వారి స్వగ్రామం కడ్తాల్ మండలం చల్లంపల్లిలో మృతిచెందారు. ఈ మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దండు కరుణాకర్‌గౌడ్, బన్నె వరుణ్, యాచారపు శంకర్ గౌడ్, ఆర్కపల్లి మాజీ వార్డుసభ్యులు ఏర్పుల శివలింగంలతో కలిసి చల్లంపల్లిలో మంగమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని నాగిల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు ఉడుతల చలమందగౌడ్, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, నాగిల్ల బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య, మాజీ వార్డుసభ్యులు పులికంటి మహేష్, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి మంగమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు మంగమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించడం జరిగిందని వివరించారు.

## శ్రీరామ్ నగర్ కాలనీలో రోడ్డు ఆక్రమణలపై ఎమ్మెల్యే ను కలిసిన బిజెపి నాయకులు..



శంకర్పల్లి మేజర్ న్యూస్( మార్చి 14) శంకర్పల్లి 14 వార్డులో గల శ్రీరామ్ నగర్ కాలనీలో రోడ్డును ఆక్రమించి కట్టడాలు కట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని శంకర్పల్లి బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రోజున శంకరపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, కమిషనర్ యోగేష్, చైర్మన్ ప్రవీణ్ కుమార్ లను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రింద బిజెపి మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు గండేటి గాయత్రి గౌడ్ ఇంటిముందు చిన్న బాత్ రూమ్ నిర్మించుకుంటే, కక్షపూరితంగా దానిని మున్సిపల్ అధికారులు తొలగించారని అన్నారు. రోడ్డును ఆక్రమించిన అందరిపై చర్యలు ఎందుకు లేవని, కేవలం బిజెపి కార్యకర్తలకే ఇది వర్తిస్తుందా అని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి రోడ్డు ఆక్రమణలపై మున్సిపల్ అధికారులను ఎన్నిసార్లు కలిసి విన్నవించిన, అప్పుడు గుర్తుకురాని ఆక్రమణ తొలగింపులు, ఇప్పుడు ఎలా గుర్తుకొస్తున్నాయని అన్నారు. కేవలం బిజెపి నాయకులపై కక్షపూరితంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, మిగతా వాళ్ళు రోడ్డును ఆక్రమించిన వారిపై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. ఇప్పటికైనా రోడ్డున ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోకుంటే శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమించి ఎవరు కట్టడాలు కట్టిన వారిని ఉపేక్షించేది లేదని మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. 14 వార్డులోని శ్రీరామ్ నగర్ కాలనీలో రోడ్డును ఆక్రమించి ఎవరు కట్టడాలు కట్టిన వాటిని తొలగిస్తామని అన్నారు. బుధవారం నాడు సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. 111 జీవోలో అక్రమ కట్టడాలకు నిబంధనల ప్రకారమే ఇంటి నెంబర్లకు కేటాయించామని తెలిపారు. 111 జీవోలో అక్రమ కట్టడాలకు మున్సిపల్ అధికారులు నిబంధన ప్రకారం ఇంటి నెంబర్లు కేటాయించారంటే, 111 జివోలో నిబంధనలకు వ్యతిరేకంగా ఇండ్లు కట్టుకునే వారికి గ్రీన్ సిగ్నల్ అందినట్లేనా అని పలువురు అభిప్రాయపడుతున్నారు. అక్రమ కట్టడాలు నిర్మించేటప్పుడు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, నిర్మాణాలు పూర్తయ్యాక వాటికి తమదైన శైలిలో ఇంటి నెంబర్లు కేటాయించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- నేటి నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు - షాబాద్ మంలంలో నాలుగు కేంద్రాలల్లో 729 మంది పరీక్షలు రాయనున్న విద్యార్థులు - షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్**








షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి-13) నేటి నుండి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు షాబాద్ మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించి, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పరీక్షలు ప్రారంభమైన రోజు నుండి పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్-144 అమల్లో ఉంటుందని తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు షాబాద్ బాలుర, షాబాద్ బాలికల, తాళ్లపల్లి, పోతుగల్, రేగడిదోస్వాడ, సర్దార్ నగర్, మన్మర్రి, హైతాబాద్, కేజీబీవీ పాఠశాల, పీఎం-3 ఆదర్శ పాఠశాల, అలాగే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు మొగిలిగిద్ద, ఆమన్‌గల్‌తో పాటు శ్రీ చైతన్య, నవజీవన్,ధ్యానహిత, హోలీ స్పిరిట్, మాంటెస్సోరి వంటి ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 729 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని చెప్పారు. పరీక్షలు సీసీ కెమెరాల నిఘాలో జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సరిపడ ఫర్నీచర్, తాగునీరు, వాష్‌రూమ్‌లు వంటి కనీస మౌలిక వసతులు ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకే చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధించబడినట్లు తెలిపారు. ఈ నిబంధనలు పరీక్ష విధులకు హాజరయ్యే సిబ్బందికీ కూడ వర్తిస్తాయని స్పష్టం చేశారు.

షాబాద్ మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు ...

షాబాద్ మండలంలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు.షాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 219 మంది విద్యార్థులుషాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 167 మంది విద్యార్థులుతాళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 93 మంది విద్యార్థులుహోలీ స్పిరిట్ పాఠశాలలో 250 మంది విద్యార్థులుఈ పరీక్షలు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారుల సమక్షంలో నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను కూడా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఈసారి విద్యార్థులకు చదువుకునేందుకు ఎక్కువ సమయం కల్పించిందని, అందువల్ల విద్యార్థులు భయాందోళనలు లేకుండా పరీక్షలకు సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి డాక్టర్ వినోద్‌నాయక్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 13): మాడ్గుల మండలం గుడితాండకు చెందిన హనుమానాయక్ సతీమణి లక్ష్మిబాయి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న గుడితాండకు చెందిన డాక్టర్ వినోద్‌నాయక్ శుక్రవారం మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, నాయకులు సక్రునాయక్, వార్డుసభ్యురాలు అలివేలు, ఎస్‌బిఐ ఉద్యోగి రాజునాయక్ తదితరులతో కలిసి లక్ష్మిబాయి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆమె భర్త, కుటుంబీకులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవతను చాటుకున్నారు. అదే విధంగా మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్ లక్ష్మిబాయి కుటుంబీకులకు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండవాసులు, నాయకులు, మృతురాలి కుటుంబీకులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి


**- గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య**



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 13)ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం గ్రామంలో ఫ్రై డే - డ్రై డే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటిలో ఉన్న వినియోగించిన కొబ్బరి బోండాలు, పై కప్పు పై గల వినియోగం లో లేని టైర్లు, కుండీలు తదితర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటుందని, విధిగా ప్రతి శుక్రవారం వాటిలో గల నీటిని తీసివేయాలని చెప్పారు. లేనిచో దోమలు పెరిగి అనేక రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని వివరించారు. చెత్తను గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లోనే వేయాలని అన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఉప సర్పంచ్ గణపురం ప్రభాకర్, వార్డు సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కుమ్మరి శివ రాములు, చీమల వెంకటయ్య, పి. అంజిరెడ్డి, పి. అశోక్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

**▶▶ కందుకూరులో నాలుగు పరీక్ష కేంద్రాలు ▶▶ పరీక్షలు రాయనున్న 748 మంది విద్యార్థులు ▶▶ ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ▶▶ పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు ▶▶ వెల్లడించిన ఎంఈఓ నరసింహ**




కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 13): నేటి నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 16 వరకు జరుగుతాయి. కందుకూరు మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ బాలుర పాఠశాల కందుకూరు 120 మంది విద్యార్థులు, మండల కేంద్రంలో నోబుల్ హైస్కూల్ 208 మంది, మోడల్ స్కూల్-ఏ నేదునూర్ 200, మోడల్ స్కూల్-బి నేదునూరు 220 మొత్తం 748 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని మండల విద్యాధికారి నరసింహ తెలిపారు. విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. తొమ్మిది గంటల ముప్పై ఐదు నిమిషాల తర్వాత పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించరు అని తెలిపారు. ఎండలు మండుతున్న దృష్ట్యా విద్యార్థులకు తాగునీరు,విద్యుత్తు సౌకర్యాలు కల్పించామని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తాత్కాలిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకులు నక్క సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు





**శామీర్ పేట, మేజర్ న్యూస్(మార్చి 13):** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ కుమారుడు నక్క సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు శామీర్ పేట లోని ఓ ప్రైవేట్ వెంచర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై సందీప్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా భారీ కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం అభిమానులు పూలమాలలు వేసి సందీప్ గౌడ్ ను సన్మానించారు.

**భవిష్యత్తులో ప్రజాసేవలో ముందుండాలి**

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ యువ నాయకుడిగా సందీప్ గౌడ్ భవిష్యత్తులో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సిములు యాదవ్,అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి,ఆర్ టి ఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, హజ్ కమిటీ మెంబర్ ముజీబ్, మూడు చింతలపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

- మండల విద్యాధికారి వెంకట్



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 13):** దోమ మండలంలనేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికా వెంకట్ తెలియజేశారు. దోమ మండలం లో ఈ విద్యా సంవత్సరానికి పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు ఒక కేజీబీవీ నుండి 490 మంది విద్యార్థులు రేపు జరిగేయస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు హాజరు అవుతున్నారు, వీరిలో బాలురు 246, బాలికలు 244,గలరు మండలం లో రెండు పరీక్ష కేంద్రాలు దోమ లో మరియు దాదాపుర్ లో ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు .జడ్ పి ఏచ్ ఎస్ దోమ లో 242 గురు విద్యార్థులు మరియుజడ్ పి ఏచ్ ఎస్ దాదాపుర్ లో 248 గురు పరీక్షలకు హాజరువుతున్నారు. 28 మంది ఇన్విజిలేటర్ లను నియమించారు. విద్యార్థులు 1గంట ముందే అనగా 8.30ఏ యం వరకు కేంద్రం చేరుకోవాలని, 9.30ఏయం కు పరీక్షలు ప్రారంభమైతుందని తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి కి లోను కాకుండా ప్రశానీత మైన వాతావరణం లో పరీక్షలు వ్రాసి మంచి ఉత్తీర్ణత సాధించి మండలాన్ని జిల్లా లో మొదటిస్థానం లో ఉంచాలని దోమ మండల విద్యాధికారి తెలియజేశారు.

# ముగిసిన వార్డు సభ్యులకు అవగాహన శిక్షణ

- ఐదు రోజుల పాటు జరుగు శిక్షణలో హాజరైన వార్డు సభ్యులు
- శిక్షణ పత్రాలు అందచేసిన అధికారులు
- ఎంపీడీఓ రతన్‌సింగ్
- డిజిటల్‌పై అవగాహణ కల్పించిన ట్రైనర్స్





**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -13):** తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం 2018 యాక్టు ప్రకారం గ్రామ పంచాయతి వార్డు సభ్యులకు విధులు, బాద్యతలపై ఐదు పాటు ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రంతో ముగిసింది. ప్రతి వార్డు సభ్యులకు గ్రామ పంచాయతి చట్టం , విధులు, భ్యాదతలపై అవగాహణ కలిగి ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్ తెలియచేశారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల రైతు వేధిక, మండల పరీషత్, ఐకేపీ భవనంలో మూడు గ్రూపులుగా వార్డు సభ్యులకు విభజించి ట్రైనర్‌లు కార్యక్రమయాన్ని నిర్వహించారు. వార్డు సభ్యులకు విధులు, వారి పాత్ర , గ్రామ పంచాయతీలల్లో గ్రామ అభివృద్ధి పనులపై తీర్మాణం ఏలా చేయాలన్న దానిపై అవగాహణ కల్పించారు. తడి- పోడి చెత్త పై అవగాహణ కలిగి ఉండాలన్నారు.డిజీటల్ పై శిక్షణ ఇచ్చారు.ఈ నెల 9 తేది నుండి ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందన్నారు. టైనర్ ఆఫ్ టైనింగ్ (టీఓటి) అధికారులు రమేష్, కిషన్‌రెడ్డి, రేవన్‌గౌడ్, విజయరాణి, వెంకటయ్య, శ్రీనివాస్, మల్లెశ్ గౌడ్, నరేందర్‌రెడ్డి, రాంచెంద్రయ్య, వెంకటయ్యతో పాటు పలువురు ట్రైనర్‌లు వార్డు సభ్యులకు విధులు, వారి బాద్యతలపై శిక్షణ కల్పించారు. గ్రామ పంచాయతీలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే విధులపై ముఖ్యంగా అవగాహణ కలిగి ఉండాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ అభివృద్ధి కోసం మంజురు చేస్తున్న నిధులు, ఏలా ఖర్చు పెట్టాలి, తీర్మాణం ఏలా చేయాలన్న దానిపై కూడ అవగాహణ కలిగి ఉండాలన్నారు. 2018 తెలంగాణ పంచాయతి రాజ్ యాక్టు ప్రకారం ప్రభుత్వం వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు.ఐదు రోజుల పాటు జరుగు శిక్షణ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుండి వార్డు సభ్యుడు హజరయ్యారు.. ప్రారంభం నుండి చివరి రోజు వరకు శిక్షణల్లో పాల్గోన్న వార్డు సభ్యులకు మండల అధికారులు దృవపత్రాలను అందచేశారు. మండలంలోని మొత్తం 38 గ్రామ పంచాయతీలల్లో 308 మంది వార్డు సభ్యులు శిక్షణకు హజరైనట్లు ఎంపీడీఓ రతన్‌సింగ్ తెలియచేశారు.

# ఎస్‌సీ యువత ఆర్థిక పురోగతికి యాక్షన్ ప్లాన్

- ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ యూనిట్లకు భారీ సబ్సిడీ: ఎస్‌సీ అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి, 13):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతిని పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సీ యాక్షన్ ప్లాన్ 2025 -26 కింద పలు పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు. ఈ పథకం కింద రూ.1 లక్ష వరకు విలువ గల ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు 90 శాతం సబ్సిడీతో, రూ.3 లక్షల విలువ గల ఎలక్ట్రికల్ త్రిచక్ర ఆటోలు (ప్యాసింజర్/గూడ్స్) 70 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ యూనిట్లు (రూ.5 లక్షల వరకు 60 శాతం సబ్సిడీ) లోన్ పద్ధతిలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి సంబంధిత పథకాల కోసం 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కల అభ్యర్థులు, భూసంబంధ/వ్యవసాయ మరియు సోలార్ పరికరాల పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు కల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం పట్టణ లేదా మున్సిపాలిటీ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదని స్పష్టం చేశారు. అభ్యర్థులు మీ సేవ ద్వారా పొందిన కుల ధృవపత్రం, ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగి ఉండి దారిద్ర రేఖకు దిగువన ఉండాలని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు టీఎస్ ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియ మార్చి 17 నుంచి మార్చి 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్‌సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, లేదా 040-24020610 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు.

# బహుళ అంతస్తు భవనాల్లో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి

- డీసీ వాణి రెడ్డి





**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 13):** బహుళ అంతస్తు భవనాల్లో అగ్నిమాపక భద్రతా పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ.వాణి రెడ్డి సూచించారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ సమీపంలోని ఏఎన్‌బీఎల్ అపార్ట్‌మెంట్స్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అగ్నిమాపక భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీసీ వాణి రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, ఎస్‌డబ్ల్యూఎం ఏఈఈ చంద్రశేఖర్‌లు కలిసి బహుళ అంతస్తు భవనాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఎలా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీ వాణి రెడ్డి మాట్లాడుతూ భవనాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలను నిబంధనల మేరకు ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారా అగ్నిప్రమాదాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

### రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్





ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్13) మత సామరస్యానికి, పవిత్ర ఉపవాస దీక్షకు ప్రతీక రంజాన్ మాసం అని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ చెప్పారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్ తో కలిసి ఉపవాస దీక్ష లో ఉన్న ముస్లిం సోదరులచే ఉపవాస దీక్షలను విరమింపజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య ఐక్యతా భావాన్ని పెంచుతాయన్నారు. ఉపవాస దీక్షలు కుటుంబంతో పాటు సమాజంలో శాంతి, ప్రేమ, సోదరభావం, దాతృత్వం పెంపునకు దోహదపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దుద్దు ఆంజనేయులు, అనుష శ్రీశైలం, నాగిళ్ల జగన్, నాయకులు జహంగీర్, చుక్క నిరంజన్ గౌడ్, వసుపుల సాయిలు, వడ్డేమోని శివకుమార్, గుజ్జరి గోపి, చాంద్ పాషా, పూసల భాస్కర్, మంచుకొండ జగదీష్, కిషోర్ నాయక్, సైదులు గౌడ్, ఈశ్వర్, చక్రి నాయక్, రమేష్ నాయక్, చాంద్, యాదగిరి, రంజిత్, టిప్పు సుల్తాన్, మజీద్ కమిటీ ల అధ్యక్షులు మాసూమ్, గౌస్, ఖాదర్ ఖాద్రి, జహంగీర్, మహబూబ్, షరీఫ్, బాబా, అబ్బు, ఫరూక్, అహ్మద్, హనీఫ్, ఖలీమ్, అఫ్రోజ్, రఫీ, తదితరులు ఉన్నారు

## నిస్వార్థ ప్రజా నాయకుడు కొండిగారి రాములు : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (మార్చి 13) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రెండు పర్యాయలు గెలిచి ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా జీవించిన వ్యక్తి కొండిగారి రాములు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్బంగా సీపీఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డి పేస్ – 3 భూ పోరాట కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ..కేవలం సర్పంచ్ గా గెలిచిన వాళ్లే ఆస్తులు కూడా బెట్టుకుంటున్న కాలంలో చిన్నప్పటి నుండే కమ్యూనిస్టు బావాలు కలిగి రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన కూడా ఎలాంటి ఆస్తులు సంపాదించుకోకుండా కేవలం ప్రజల సంక్షేమం కోసం మాత్రమే పాటు పడ్డారని అన్నారు. ఎమ్మెల్యే అయి ఉండి కూడా సాధారణ ప్రజల లాగా సైకిల్, బస్సులో ప్రయాణం చేసేవారని తెలిపారు. తండాల, గ్రామాల ప్రజల కోసం మౌలిక సదుపాయాలను కల్పించారని అన్నారు. నేటితరం యువత, రాజకీయ నాయకులు కొండిగారి రాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తన బాల్యంలో కూడా తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో తన వంతు పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ ఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డి, పల్లె నర్సింహా, మండల నాయకులు అజ్మీరా హరిసింగ్ నాయక్, ప్రసాద్, అరుణ, నవనీత, మధు, రాములు, గణేష్, యాదగిరి, నిరంజన్, గోపి, వీరేష్, శ్రీధర్ రెడ్డి, నీలా, వీణ, కావేరి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**- మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట - మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ 2026- 2027 అంచనా బడ్జెట్ 1892.98 లక్షలు**







శంకరపల్లి మేజర్ న్యూస్ ( మార్చి 13)..... శంకర్పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం రోజున శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్లాస్టిక్ ను రీసైకిలింగ్ చేసిన వస్తువులతో తయారుచేసి, అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్ ను ఆయన పరిశీలించారు. ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 2026– 2027 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన అంచనా బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నారు. 2026– 2027 అంచనా బడ్జెట్ 1892.98 లక్షలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జూలకంటి శ్వేత, మున్సిపల్ కమిషనర్ యోగేష్, మేనేజర్ అంజన్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం లో మున్సిపల్ అధికారులు విఫలం......

శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ నిషేధించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. ప్రభుత్వం అప్పుడప్పుడు ప్లాస్టిక్ నిషేధంపై అధికారులపై ఒత్తిడి తెచ్చినప్పుడు, అప్పటికప్పుడు హడావుడి చేసి నామమాత్రంగా కొన్ని దుకాణాలలో ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేసి అప్పటికప్పుడు చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికీ శంకర్పల్లి మున్సిపల్ కేంద్రంలో ప్లాస్టిక్ నిషేధం చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. ఇప్పుడు ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికలో ప్లాస్టిక్ నిషేధం పై మాట్లాడుతున్న అధికారులు, శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## పదవ తరగతి విద్యార్థుల పరీక్షల కోసం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువుకు ఆటంకం

**- ఉపాధ్యాయుల కొరతలతో విద్యార్థులకు అన్యాయం -ఎంఈఓ కు మొరపెట్టుకున్న మారని వైనం**




శంకర్పల్లి మేజర్ న్యూస్( మార్చి 14) శంకర్పల్లి మండల మరియు పట్టణ కేంద్రంలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలుగుతున్నాయి. సోమవారం నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు ఇన్విజిలేటర్లను నియమించడంలో విద్యాధికారులు విఫలమవుతున్నారు. శంకర్పల్లి మండల ప్రాథమిక పాఠశాలలో () మొత్తం ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు బోధన జరుగుతుండగా, మొత్తం 240 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మొత్తం పాఠశాలలో 9 తరగతులకు గాను ఆరుగురు రెగ్యులర్ ప్రభుత్వ టీచర్లు, ఇద్దరు వాలంటరీ టీచర్లు ఉన్నారు. ఇందులో ఆరుగురు రెగ్యులర్ టీచర్లలో ఎప్పుడూ ఒకరు లీవ్ లో ఉండగా, అతి తక్కువ జీతాలు కలిగి ఉండడంతో వాలంటీర్లు గత కొన్ని రోజులుగా పాఠశాలకు రావడం లేదు. దీంతో విద్యార్థులకు చదువు చెప్పడంలో ఎంపీపీఎస్ స్కూల్ లో గల టీచర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు సోమవారం నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు ఉన్న ఐదుగురు టీచర్లలో ఇద్దరినీ ఇన్విజిలేటర్ గా నియమించడంతో, ముగ్గురు టీచర్లతో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతుంది. గతంలో కూడా ఇందులో నుండి ఇంటర్మీడియట్ పరీక్షలకు కూడా టీచర్లను ఇన్విజిలేటర్లుగా నియమించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల విద్యాధికారి అక్బర్ కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, తన ఇష్టారాజ్యంగా విద్యార్థుల చదువును గాలికి వదిలేసి, తనకిష్టం వచ్చిన వారిని ఇన్విజిలేటర్లుగా నియమించడంతో పేద విద్యార్థుల చదువు కత్తి మీద సాముల కొనసాగుతుంది. ఇప్పటికైనా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అన్యాయం జరగకుండా అక్కడ ఉన్న టీచర్లకు కాకుండా, 10వ తరగతి పరీక్షలకు ఇన్విజిలేటర్లుగా వేరే వారిని నియమిస్తే వారికి అన్యాయం జరగకుండా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాధికారి సుశీందర్రావును వివరణ కోరగా, ఈ విషయంపై తాను చర్యలు తీసుకుంటానని, విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఎంఈఓ కు ఆదేశాలు ఇస్తామని తెలిపారు.

## ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు మరణం తీరని లోటు. టీపీసీసీ సెక్రెటరీ కొత్త కురుమ శివకుమార్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 13 ) :సీపీఐ సీనియర్ నాయకులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు మృతిపట్ల టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కొండిగారి రాములు రాజకీయాల్లో విలువలతో కూడిన, నిష్పక్షపాతమైన వ్యక్తి అని, ఎమ్మెల్యేగా గెలిచి సాధాసీద జీవనంతో చివరి క్షణం వరకు నిరాడంబర జీవితం గడిపారని ఆయన కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న ఆయన మరణం తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## నూతన ఎస్ హెచ్ఓను కలిసిన కేశవులు




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్13) ఆమనగల్లు ఎస్ హెచ్ ఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ వెంకటేశ్వర్లను శుక్రవారం పట్టణంలోని స్థానికపోలీస్ స్టేషన్లలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ హెచ్ ఓ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమండ్ల రమేష్ , గోపాల్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

## బహుజన రాజ్యాధికార యుద్ధభేరి సభకు పెద్ద ఎత్తున తరలాలి

- బిఎస్పీ నాయకులు గ్యార గోవర్ధన్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి 13): రేపు 15న జరిగే బీఎస్పీ బహుజన రాజ్యాధికార యుద్ధభేరి సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పెద్ద ఎత్తున తరలి రావాలని మేడ్చల్ జిల్లా బిఎస్పీ నాయకులు గ్యార గోవర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో మహాత్మా దంత నాకాన్షీరాం జయంతిని పురస్కరించుకొని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్, బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ నేతృత్వంలో బడంగ్పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో సాయంత్రం ఐదు గంటలకు జరుగు ఈ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ



**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -13) :** పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో శుక్రవారం రైతు వేధిక భవనంలో పలు గ్రామాల రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం పై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భార్గవి, గరుడ డ్రోన్‌ప్రతినిధి దిలీప్, మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్, మాజీ సర్పంచ్‌లు కిషన్‌రావు, శ్రీనివాస్, ప్రకాశంతో పాటు జనగాం, మంబాపూర్, రుక్మాపూర్, కొండాపూర్, దుగ్గాపూర్, పెద్దేముల్, మారేపల్లితో పాటు పలు గ్రామాల రైతులు పాల్గోన్నారు. రైతులకు డ్రోన్ ప్రదర్శనతో పాటు డ్రోన్‌ల వల్ల కలిగే లాభాలు, మరియు డ్రోన్ దీది పథకాల గురించి తెలియచేశారు. అదేవిదంగా సేంద్రీయ వ్యవసాయ, అధిక సంద్రత , సాంకేతిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ సీఆర్‌పీ లావణ్య మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయంలోని జీవామృతం , బీజామృతం , ఘనజీవామృతం వంటి కషాయాల తయారి పద్దతుల గురించి మరియు సేంద్రీయ వ్యవసాయం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి పవన్‌పీతమ్ మాట్లాడుతూ అధిక సంద్రత పత్తి వల్ల లాభాలు పోందవచ్చన్నారు. కోరమండల్ నానో డీఏపీ ఉపయోగం గురించి మరియూ యురియ వల్ల ప్రభుత్వానికి కలిగే ఆర్థిక భారాన్ని కంపని వ్యవసాయ శాస్త్రవేత శ్యామ్ సుందర్‌రెడ్డి రైతులకు వివరించారు. జాతీయ ఆదర్శ రైతు, జాతీయ అవార్డు గ్రహీత రుద్రారం నారాయణ మాట్లాడుతూ దేశి కంది మరియు వరి వెరైటీల గురించి వివరించారు.

## గ్యాస్ సరఫరా విధానం సక్రమంగా జరగాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మార్చి 13):** జిల్లాలో గృహ వినియోగ ఎచ్ పి గ్యాస్ సరఫరా విధానం సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు, పంపిణీ విధానం, బుకింగ్ ప్రక్రియ మరియు వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా జరుగుతున్నదా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ బుకింగ్ నుండి డెలివరీ వరకు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సెంటర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ కొరత ఉందనే అసత్య ప్రచారం నమ్మవద్దు

- గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తాం.. • మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 13):** ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నల్ల మాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్దాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ రాజేశ్వరి, సివిల్ సప్లయ్ అధికారి సుదర్శన్, డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, వ్యవసాయ అధికారి రాజారత్నం, ఉద్యాన వన శాఖ అధికారి సత్తార్ , ఇరిగేషన్,మార్కెటింగ్ అధికారులు తదితరలు పాల్గొన్నారు.

# బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13):** బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునః పరిశీలన (ఎస్ ఆర్ ఐ)లో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ, లక్ష్యం మేరకు మ్యాపింగ్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూతు స్థాయి అధికారుల, ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ద్వారా అధికారులకు మ్యాపింగ్ ప్రత్యేక ఫై విధివిధానాలను సూచించారు. పది రోజుల్లోగా 80 శాతం లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జూమ్ ద్వారా తహసిల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ.. జిల్లాలో 68.30 శాతం మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో బూతు స్థాయి అధికారులను ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మసకతో కూడిన ఫోటోలు, లాజికల్ ఎర్రర్స్, మార్పులను గుర్తించి సరిచేసుకోవాలని తెలిపారు. డబల్ వున్న ఓట్లను గుర్తించి వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 6, 7, 8 ఫారాల పెండింగ్ కు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో 1133 సూపర్వైజర్లు , బూతు స్థాయి అధికారులున్నారని, గుర్తిపు కార్డులు లేనివారిని కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 946 బూతు స్థాయి ఏజెంట్లు ఉన్నారని, రాజకీయ ప్రతినిధులను సంప్రదించి మిగతా బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ, గ్రామ స్థాయిలలో మెరుగ్గా పనిచేసినట్లయితే 85 శాతం మ్యాపింగ్ అవుతుందని, దీనిపై తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాటులకు తావునీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్వో మంగీలాల్, ఆర్డీవో వాడుచంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తహసిల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు సమయానికి అందించాలి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13):** జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారము వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం/ఎస్ గుల్షన్ బ్రదర్స్ మరియు ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు మరియు రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా నిల్వ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.. ఈ తనిఖీలో భాగంగా ఎరువుల విక్రయం ఈ-పాస్ యంత్రం ద్వారా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. దుకాణాల్లో ఉన్న ఎరువుల వాస్తవ నిల్వలను (గ్రౌండ్ బ్యాలెన్స్) కూడా పరిశీలించి రికార్డులతో సరిపోల్చి తనిఖీ చేశారు. అదేవిధంగా పురుగుమందుల విక్రయానికి సంబంధించిన లైసెన్సులు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికేట్లను కూడా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు మరియు పురుగుమందులు విక్రయించాలని, ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్, ఎంఎఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వార రైతుల ఖాతాల్లో డబ్బ్యులు

▶▶ నరేంద్ర మోడీ చిత్ర పటానికి బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో పాలభిషేకం ▶▶ తలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : దేశంలోని ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం కింద 2వేలు ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం, 22వ విడత నిధులను విడుదల చేస్తున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి మండల బిజేపి శాఖ ఆద్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సంర్భంగా బిజేపి మండల అద్యాక్షులు తిరుమణి రవిగౌడ్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేరుగా వారి అకౌంట్ లో జమ చేయడం వలన రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జన్ ధన్ బ్యాంకు ఖాతాలు రైతులకు ఓపెన్ చేయించి వారికే డబ్బులు నేరుగా ఇవ్వడం విప్లవాత్మకమైన మార్పు తో ఈ పథకం అమలు చేస్తున్నారని తెలిపారు. రైతుల ఆదాయం రెట్టింపు కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు దేశ వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాలను బలోపేతం చేయడంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్, యువ మోర్చా రాష్ట్ర నాయకులు నీలకంఠ పాండు, మాజీ ఎంపీటీసీ హేమ రాజు, మాజీ ఉపసర్పంచ్ అనిల్ ముదిరాజ్, దుర్గాపురం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి హరికాంత్, దుర్గాపురం బాలకృష్ణ , బోల శీను, పోతుగంటి మహేష్. నూకం మహేష్. తుమ్మ శీను, విజయ్, రైతులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : మండల పరిదిలోని పడకల్ గ్రామంలో జోగు స్వాతి భర్త పేరు కిరణ్‌కు ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవ్వడంతో శుక్రవారం నూతన గృహప్రవేశం కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై స్థానిక సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి సొంతింటి కళ నెరవేరుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు జోగు స్వాతి కిరణ్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సమ్మ, జోగు రమేష్, గ్రామ ఉపసర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్, వార్డు సభ్యులు జోగు విజయ్, జిల్లెల్ల సువాసిని, లట్టుపల్లి వసంత రంగారెడ్డి, అబ్దుల్ వాజిద్, బురిగళ్ళ రాధికా రమేష్, బండగల చందు, చెవిటి విమలమ్మా, జనిగే నరసింహ, చెవిటి విజయ్ కుమార్, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంగమ్మకు నివాళులు అర్పించిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ దశదినకర్మ చల్లంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్‌ను పరమార్శంచి, మంగమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళుల అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ జెడ్పిటిసి పద్మ నర్సిమా ముదిరాజ్, మాజీ సర్పంచ్ జ్యోత్తయ్య, వెల్జాల్ సర్పంచ్ వెంకటేష్, వెంకటేష్ అన్న మిత్రమండలి ముఖ్యనాయకులు బుచ్చి బాబు, చౌటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూసి తీరాన బాధితుల మౌన పోరాటం తమ ఇండ్లని కూల్చకుండా మూసిని అభివృద్ధి చేసుకోండి

రాహుల్ గాంధీ కేసి వేణుగోపాల్‌కి పోస్ట్ కార్డు ద్వారా వినతి




గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 13) మూసీ నది సుందరీకరణ లో నివాసాలను కోల్పోతున్న బాధితులు శుక్రవారం హైదర్ షాకోట్ డివిజన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీలో మౌన పోరాటం దీక్షను నిర్వహించారు. మూసి సుందరీకరణ పేరుతో తమ ఇండ్లను కూల్చవద్దని రాహుల్ గాంధీకి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ కు పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూసీ నది నీ అభివృద్ధి చేయాలంటే తమ ఇండ్లను కూల్చాలా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? మూసి అభివృద్ధికి వ్యతిరేకం కాదని కానీ తమ ఇండ్లను కూల్చకుండా అభివృద్ధిని చేపట్టాలని ముఖ్యమంత్రిని వేడుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూసి సుందరి కరణలో తమ ఇండ్లను కోల్పోవాల్సిందేనని ప్రకటించినప్పటి నుండి బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వాలైన ప్రజల సంక్షేమం కొరకు పని చేయాలి కానీ వారిని ఇలా రోడ్డుకిచడం దారుణమని మండిపడ్డారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని బ్రతుకులు తమవివని కన్నీటి పరవంతమయ్యారు. ప్రతినెల వేల రూపాయల ఇఎంఐ లు కడుతున్నామని. ప్రభుత్వం తమ ఇండ్లను కూల్చిన బ్యాంకులు మాత్రం ఇఎంఐ కట్టకుండా తమను వదిలి పెట్టదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ఇండ్లను కూలిస్తే రోడ్డున పడతామన్నారు. తమ ఇండ్లను కూల్చకుండా మూసీ నదిని అభివృద్ధి చేయాలని కోరారు.

# రేషన్ షాప్ వద్ద అవుట్ ఆఫ్ స్టాక్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 13): రేషన్ షాప్ వద్ద రేషన్ బియ్యం అందుబాటులో లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి షాహిన్ నగర్ లో గల రేషన్ షాప్ వద్ద అవుట్ ఆఫ్ స్టాక్ అని నోటీసు పెట్టి షాపు మూసి వేయడం వల్ల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయంపై రేషన్ డీలర్ ను అడగగా, ఎంఎల్ఎస్ పాయింట్ నుండి ఇప్పటివరకు స్టాక్ రాలేదని తెలిపారు. ప్రతినెల సాధారణంగా పోర్టబిలిటీ అలాట్మెంట్ పదవ తేదీకి ముందే వస్తుందని, కానీ ఈ నెలలో అది 11వ తేదీ రాత్రి మాత్రమే వచ్చినట్లు సమాచారం ఇచ్చారు. అయినప్పటికీ ఇప్పటివరకు రేషన్ బియ్యం సరఫరా జరగలేదు. రంజాన్ మాసం కొనసాగుతున్న ఈ సమయంలో పేద ప్రజలకు రేషన్ సరుకులు చాలా అవసరం. కానీ రేషన్ షాప్ వద్ద అవుట్ ఆఫ్ స్టాక్ నోటీసు పెట్టి షాప్ మూసివేయడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎంఎల్ఎస్ పాయింట్ నుండి తక్షణమే రేషన్ బియ్యం సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. పేద ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్13): యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సుబాహు రాజ్ భర్ జీవన ఉపాధి కోసం తన కుటుంబంతో కలిసి శ్రీరామ కాలనీకి వచ్చి, మే పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ నెల 9న ఉదయం 8:30గంటల సమయంలో రాజ్ భర్ , అతని భార్య పూనం దేవితో కలిసి తమ పనులకు వెళ్లారు. ఆ సమయంలో వారి ఇద్దరు కుమారులు, కుమార్తె కుమారి రాధా(15) ఇంట్లోనే ఉన్నారు. రాత్రి 7గంటలకు రాజ్ భర్ అతని భార్య పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చి చూడగా, వారి కుమార్తె ఇంట్లో కనిపించలేదు. తన చిన్న కుమారుడిని కుమార్తె గురించి ఆరా తీయగా సరుకులు తీసుకురావడానికి వెళ్లి రాలేదని చెప్పాడు. సంవత్సరం క్రితం కూడా అతని కుమార్తె లాలి రామ్ అనే వ్యక్తితో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లి, తర్వాత తిరిగి వచ్చారని, తన కుమార్తె అదృశ్యం వెనుక ఉత్తర ప్రదేశ్ కు చెందిన లాలిరాం హస్తం ఉందని రాజ్ భర్ అనుమానం వ్యక్తం చేస్తూ, పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చెల్లి అదృశ్యంపై అక్క ఫిర్యాదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 13): చెల్లి అదృశ్యంపై అక్క ఫిర్యాదు చేసిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలాపూర్ మండలం, జల్ పల్లి వాది ఏ ముస్తఫా ప్రాంతానికి చెందిన నుస్రత్ ఫాతిమా తల్లిదండ్రులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నుస్రత్ ఫాతిమా చెల్లెలు జీనత్ ఫాతిమా(18) పదవ తరగతి వరకు చదువుకొని, ఇంట్లోనే ఉంటుంది. ఈనెల 13న 12గంటలకు, ఇంట్లో సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లి, తిరిగి రాలేదు. దీంతో నుస్రత్ ఫాతిమా తన చెల్లి గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో, కుటుంబ సభ్యులతో కలిసి, తన చెల్లెలి అదృశ్యంపై పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కలుషిత నీటి సరఫరా పై నిరసన చేసిన కిస్మత్పూర్ డివిజన్ ప్రజలు



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 13) కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని ప్రజలకు కలుషిత నీరు సరఫరా కావడంతో జలమండలి అధికారులపై శుక్రవారం హిమాయత్ సాగర్ మంచినీటి శుద్ధి కేంద్రం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన స్థానికులు. హిమాయత్ సాగర్ జలాశయం వద్ద ఉన్న మంచినీటి శుద్ధి కేంద్రం పనిచేయకపోవడం వలన తమకు మురుగునీరు సరఫరా అవుతుందని స్థానికులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమ ప్రాంతానికి కలుషిత నీరు సరఫరా అవుతుందన్నారు. గత 15 రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్తే పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి సరఫరా కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఆకుపచ్చని రంగులో నీరు సరఫరా అవుతుంటే అధికారుల కండ్లకు కనిపించడం లేదా అని ధ్వజమెత్తారు. ప్రజల ప్రాణాలపై ఇంత నిర్లక్ష్యం వ్యవహరించడం పై మండిపడ్డారు. జలమండలి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి సురక్షితమైన నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ నిరసన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంటి శ్రీనాథ్, కిస్మత్పూర్ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే తల్లి గుర్కా మంగమ్మకు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 13): కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ తల్లి గుర్కా మంగమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందింది. ఈమేరకు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, తలకొండపల్లి మాజీ ఎంపిపి సి.ఎల్ శ్రీనివాస్‌యాదవ్, ఆమనగల్లు బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము, వివిధ మండలాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంగమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారు నివాళులర్పించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను వారి కుటుంబీకులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్ల మంభ జయంతి వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : మండల కేంద్రంలో శుక్రవారం కుమ్మరి సంఘం ఆద్వర్యంలో ప్రసిద్ధ కవయిత్రి మొల్ల మాంభ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తలకొండపల్లి ఎస్సై శేఖర్, స్థానిక సర్పంచ్ కటికల శేఖర్‌యాదవ్, ఉప సర్పంచ్ కోటీశ్వర్‌ముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మొల్ల మాంభ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లమాంబ 16వ శతాబ్దానికి చెందిన కవయిత్రి, కుమ్మరి కులానికి చెందిన ఆడపడుచు అని ఆమే రామయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువాదించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శానమోని పాండు ముదిరాజ్, నీలకంఠ పాండు, మాజీ ఉప సర్పంచ్ అనిల్ ముదిరాజ్, తిరుమణి రవిగౌడ్, కుమ్మరి సంఘం మండల అధ్యాక్షులు దుర్గాపురం నగేష్, మాజీ అధ్యాక్షులు పాండు, కాన్గుల మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యాక్షులు కుమ్మరి శంకర్, తిరుపతయ్య, దశరథం, బాకృష్ణ, కుమార్, రవి, అంజనేయులు, చెన్నయ్య, శివుడు, రాజు తదితరులు పాల్గోన్నారు.

## వేసవి కాలంలో రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి : జూలపల్లి సర్పంచ్ కడారి శేఖర్‌యాదవ్






తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : వేసవి కాలంలో రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని జులపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అన్నారు. ఉద్యాన శాఖ అధికారిణి హిమ బిందు ఆద్వర్యంలో సర్పంచ్ శేఖర్ యాదవ్ ద్వార రైతులకు ఉచిత కూరగాయల విత్తనా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాలా మంది రైతులకు ఉచితంగా విత్తన ప్యాకెట్లను అందజేసినట్లు సర్పంచ్ శేఖర్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారిణి హిమబిందు మాట్లాడుతూ వేసవి కాలంలో రైతులు ఆరుతడి పంటల పైన, ముఖ్యంగా కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఈఓ సీతారాం, కొండల్, జులపల్లి గ్రామ రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా కోలన్ శంకర్ రెడ్డి

**- రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు కృతజ్ఞతలు - రైతు సహకార సంఘాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు**



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 13): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు కోలన్ శంకర్ రెడ్డిను పార్టీ రాష్ట్ర కో-
ఆపరేటివ్ సెల్ కన్వీనర్గా నియమించిన సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు ను ఆయన శుక్రవారం ఉదయం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోలన్ శంకర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి, స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించి
నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతు సహకార సంఘాలు మరియు సహకార విభాగాలకు సంబంధించిన సమస్యలను దగ్గరగా అధ్యయనం చేయాలని
సూచించారు. రైతులు, ప్రజలకు సహకార రంగం ద్వారా అందాల్సిన సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సహకార విభాగాన్ని మరింత బలోపేతం చేసి రైతుల అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే సహకార రంగంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోలన్ శంకర్ రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశించారు. దీంతో బీజేపీని సహకార రంగంలో మరింత బలపరిచే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ గౌరి శంకర్, సి.ఎన్. రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు సురేష్ కుమార్తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతలు మరింత సమర్థంగా నిర్వహిస్తూ రైతులు మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోలన్ శంకర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## అగ్ని భద్రత లేని బహుళ అంతస్తుల భవనాలపై జీహెచ్ఎంసీ దృష్టి

**బడంగ్‌పేట్ సర్కిల్-16లో తనిఖీలు భద్రతా చర్యలు తీసుకోవాలని యజమానులకు నోటీసులు**




బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి13): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు బడంగ్‌పేట్ సర్కిల్-16లో అగ్ని భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ప్రజా పాలన "99 ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డిప్యూటీ కమిషనర్ పి. సరస్వతి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు బహుళ అంతస్తుల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు లేని పలు భవనాలను అధికారులు గుర్తించారు. అగ్ని భద్రతా ప్రమాణాలు పాటించని భవన యజమానులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవనాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయడం, అత్యవసర మార్గాలను అందుబాటులో ఉంచడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని అధికారుల ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. డిప్యూటీ కమిషనర్ పి. సరస్వతి మాట్లాడుతూ... అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించని కొందరు బహుళ అంతస్తుల భవన యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా భవన యజమానులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే అగ్ని భద్రతా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ఎం. దినేష్తో పాటు
ఔట్‌సోర్సింగ్ సిబ్బంది శ్రీకాంత్, అంజయ్య, మహిపాల్, సత్యనారాయణ, శివ, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు.

## మృతునికి నివాళులర్పించిన కౌన్సిలర్ పాపిశెట్టి రాము



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 13)ఆమనగల్లు పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన గడిగే నరసింహ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, ఆమనగల్లు మునిసిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము మృతుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటానని, పిల్లల చదువుకు తన వంతు సహాయం అందిస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిళ్ల జగన్, నాయకులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మునగనూర్ లో నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రారంభం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 13 ) : ఆదిభట్ల సర్కిల్ తొర్రూరు డివిజన్ పరిధిలోని మునగనూర్ లో నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయంను నేడు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పాత వార్డు కార్యాలయాన్ని అధికారులు రంగులు వేసి ముస్తాబు చేశారు. వనస్థలిపురం నుంచి సబ్ రిజిస్టర్ కార్యాలయం మునగనూరుకు తరలి రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై భూ రిజిస్ట్రేషన్, ఆస్తి లావాదేవీలకు సంబంధించిన పల్ సేవలు మరింత సులభతరం అవ్వనున్నాయి.

## విద్యార్థుల ప్రత్యక్ష విజ్ఞాన ప్రదర్శనలు

**- లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా ఏలూసియం వార్షిక విద్యా నివేదిక కార్యక్రమం - ప్రదర్శనలు ఆకట్టుకున్న వేడుక...తల్లిదండ్రులు, విద్యావేత్తల ప్రశంసలు**






బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 13): బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో ఏలూసియం పేరుతో వార్షిక విద్యా సంవత్సర నివేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రతిబింబించే విధంగా తరగతుల వారీగా ప్రత్యక్ష విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు "క్రీడో" పేరుతో వినూత్న ప్రదర్శనలు ఇవ్వగా, ప్రైమరీ విద్యార్థులు "క్రిసలీస్" అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. చిన్నారులు తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను స్టేజ్‌పై ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ తమ సృజనాత్మకత, మేధస్సును చాటుకున్నారు. వారి ప్రతిభను చూసి హాజరైన విద్యావేత్తలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లార్డ్స్ సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు విజ్ఞానం, వైజ్ఞానిక ఆలోచన, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి విద్యార్థి తన ప్రతిభను వెలికితీసుకుని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం లార్డ్స్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీశ్ కుమార్తో కలిసి స్కూల్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో ఆసక్తి పెంపొందించుకునే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారుల ప్రతిభను అభినందించారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా ముగిసిందినీ పేర్కొన్నారు.